# తొలి అక్షరం

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 200 పేజీలు - 09 శుక్రవారం 13 జూన్ 2025


## విమాన ప్రమాదంపై పవన్ దిగ్భ్రాంతి

### - సంతాపం తెలిపిన హరీష్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్12:** అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న విమాన ప్రమాదంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఇది ఊహించలేని ఘటన అని, దేశమంతా బాధిత కుటుంబాలకు అండగా నిలబడాల్సిన సమయమని అన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కుప్పకూలిపోవడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులకు బలం చేకూరాలని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం



- టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం
- మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ
- ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా







**తొలి అక్షరం/గాంధీనగర్, జూన్ 12:** మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్‌ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు మిగతావి 2లో

# ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర

### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్12:** దేశ ఆర్థిక ఆరోగ్య భద్రతను చార్టెడ్ అకౌంట్లు సమర్థంగా నిర్వహిస్తు న్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. జాతీయ స్థాయి సిఏ విద్యార్థుల సదస్సులో భాగంగా ముఖ్యోపన్యాసం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. సిఏ అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఇది జాతి నిర్మాణంలో భాగస్వామ్యం అన్నారు. మీ నిజాయితీయే మీ అత్యంత విలువైన ఆస్తి. - టెక్నాలజీ, ఆటోమేషన్ వేగంగా మారుతున్న ఈ యుగంలో నైతికతకు కట్టు-బడి ఉండే అవసరం మరింత పెరిగింది. మీరు చేసే ప్రతి పని నిజాయితీ, సమన్యాయం, బాధ్యతను ప్రతిబింబించాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్ తెలంగాణను ప్రపంచ పటంలో నిలపాలనే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం అనేక మెగాపథకాలపై దృష్టిసారించినట్లు- భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యంగా, హైదరాబాద్‌ను చార్టెడ్ అకౌంట్లకు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పార్క్‌ల ద్వారా మిగతావి 2లో



# ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్12:** అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

### - వేర్వేరు ప్రాంతాల్లో ఆరుగురు మృత్యువాత



**తొలి అక్షరం/ఆదిలాబాద్,జూన్12:** ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు ఆరుగురు రైతలను బలితీసుకుంది. వేర్పవేరు ప్రాంతాలో పిడుగపాటు కారణంగా మొత్తం ఆరుగురు మృతి చెందారు. విత్తనాలు వేయడానికి వెళ్లిన సమయంలో పిడుగు పడడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అకాల వర్షం ఆరుగురు రైతులను పొట్టన బెట్టుకుంది. రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలతో విత్తనాలు వేసేందుకు సిద్ధమైన రైతుల కుటుంబాల్లో విషాదం నింపింది. ఏజెన్సీలోని గాదిగూడ మండలం పిప్పిరిలో 14 మంది రైతులు వ్యవసాయ కూలీలతో కలిసి మొక్కజొన్న విత్తులు వేసే క్రమంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వచ్చింది. వర్షం నుంచి రక్షణ కోసం పొలంలోనే ఉన్న కర్రలతో ఏర్పాటు చేసిన గుడిసెలోకి అందరు వెళ్లారు. అదే సమయంలో గుడిసెపై పిడుగు పడింది. ఈ ఘటనలో పెందూర్ మాదర్రావు(45), సంజ(22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన 10 మందిని తొలుత ఝరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆ తరువాత రిమ్స్ ఆసుపత్రికి తరిలించారు. జిల్లాలోని బేల మండలంలో వేర్వేరు ప్రాంతాల్లో పడిన పిడుగు పాట్లకు ఇద్దరు మహిళలు మిగతావి 2లో



# విమాన ప్రమాదంపై కేసీఆర్ దిగ్భ్రాంతి

- మృతులకు నివాళి.. బాధిత కుటుంబాలకు సానుభూతి
- పరిహారమిచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్12:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. నివాసాలపై విమానం కూలిపోయిన ఘటనలో ప్రయాణికులు, సామాన్యులు, వైద్య విద్యార్థులు మరణించడంపై ఒక ప్రకటనలో విచారం వ్యక్తం మిగతావి 2లో

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి..

- వారంరోజుల్లో నివేదిక ఇవ్వాలని మంత్రి పొంగులేటి ఆదేశం
- డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బలోపేతానికి ఉన్నతస్థాయి కమిటీ



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్12:** రాష్ట్రంలో సాధారణకంటే ఎకువ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం వరదలు, వానలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నష్టం జరిగిన తర్వాత కాకుండా ముందే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు.వీలైనంత మేరకు ప్రాణ, ఆస్తి, ఆర్థికనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. విపత్తుల నిర్వహణ విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్, అగ్నిమాపక డీజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్, కమాండ్ కంట్రోల్ సెంటర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్అండ్‌బీ, ఆరోగ్యశాఖ కమిషనర్లతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ వారంరోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

# జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల్లో మార్పులు

### సీతక్కకు నిజామాబాద్ బాధ్యతలు



# విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలి

### - మంత్రి పొన్నం ప్రభాకర్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్12:** గురుకులాల్లోని విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని, నాణ్యమైన విద్య, ఆహారం అందించాలని సిబ్బందికి బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ఆదేశించారు. గురువారం నుంచి విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో బీసీ సంక్షేమశాఖ, గురుకుల సొసైటీ అధికారులు, సంక్షేమహాస్టళ్ల వార్డెన్లతో సచివాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రిన్సిపాల్స్, హాస్టల్ వార్డెన్స్ ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు. సమస్యలు



క్షేత్రస్థాయిలో పరిష్కారం కాకపోతే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో అధికారుల దృష్టికి తేవాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్, ఎంజేపీ సెక్రటరీ బడుగు సైదులు, జాయింట్ సెక్రటరీలు తిరుపతి, మద్దిలేటి పాల్గొన్నారు.

## ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. తెలంగాణ ఈ రోజు దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ- పడుతోంది. రీజినల్ రింగ్ రోడ్, మూసీ రివైటలైజేషన్, ఫ్యూచర్ సిటీ- ప్రాజెక్టుల వంటి యోచనలతో తెలంగాణ అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలుస్తోంది,‘ అని డిప్యూటీ- సీఎం వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు భట్టి విక్రమార్క జ్ఞానాన్ని, నైతికతను రెండు చేతుల్లో పట్టు-కొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చార్టెడ్ అకౌంట్ల కృషి తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యం కావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

(మొదటి పేజీ తరువాయి)

మృతిచెందారు. సాంగిడిలో పొలం పనులు చేస్తున్న నందిని (30), సోనాన్స్‌లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీ(35)పై పిడుగు పడడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఉదయం పొలం పనులకు వెళ్లినవాళ్లు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తు న్నాయి. ఉట్నూర్ మండలం కుమ్మరితాండలో వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురు రైతులు రహదారిపై వెళ్తున్న దాదాపు 15 మంది బాటసారులు.. వర్షం రావడంతో పొలంలోని పశువుల పాకలోకి వెళ్లారు. ఆ సమయంలో పిడుగుపడటంతోనే కుమ్మరితాండలోని ఒకే కుటుంబానికి చెందిన రైతులు బోకన్ ధన్‌రాజ్ (27), నిర్మల (36), టోకన్ కృష్ణబాయి (30)లకు గాయాలయ్యాయి. తాంసీ మండలం బండలానాగాపూర్లోని రామాలయంపై పిడుగు పడటంతో పైనున్న ఆలయం గోపురం స్వల్పంగా ధ్వంసమైంది.

## విమాన ప్రమాదంపై కేసీఆర్ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఆప్తులను కోల్పోయి శోకతప్త హృదయులైన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని, మృతుల కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కేంద్రంతోపాటు గుజరాత్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

## జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల్లో మార్పులు

**- సీతక్కకు నిజామాబాద్ బాధ్యతలు**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్12:** తెలంగాణ ప్రభుత్వం జిల్లా ఇన్‌చార్జి మంత్రులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నది. కేబినెట్‌లోకి కొత్తగా తీసుకున్న మంత్రులకు సైతం బాధ్యతలు అప్పగించింది. పాత మంత్రులకు కేటాయించిన జిల్లాలను మార్చింది. మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి బాధ్యతలు అప్పగించింది. నల్లగొండకు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఖమ్మం జిల్లాకు వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్‌కు జూపల్లి కృష్ణారావు బాధ్యతలు అప్పగించింది. నిజామాబాద్ ఇన్‌చార్జిగా సీతక్క, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వర రావు, మహబూబ్‌నగర్‌కు దామోదర్ రాజనర్సింహా, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్‌చార్జిగా పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

## పీఎస్సీతో తొలగనున్న లీగల్ చిక్కులు

**- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్12:** ఉద్యోగ నియామక ప్రక్రియలో న్యాయపరమైన చిక్కులను తొలగించేందుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్-సీ) చాలా దోహదపడు తుందని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. గురువారం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో నల్సార్ యూనివర్సిటీలో ‘ఉద్యోగ నియామకాల్లో న్యాయపరమైన చిక్కులు’ అంశంపై ఏర్పాటు చేసిన జాతీయ సదస్సులో యూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్‌తో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. సదస్సు నిర్వహణలో టీజీపీఎస్సీ చొరవ చూపిందని అభినందించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ పీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామక ప్రక్రియలో వివాదాలను తగ్గించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లార్జ్ లాంగ్వేజ్ మాడల్స్, డిజిటలైజేషన్‌ను ఉపయోగించుకోవాల్సిన అవసరముందని తెలిపారు. సదస్సులో టీజీపీఎస్సీ చైర్మన్ వెంకటేశం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు-చేసినట్లు- తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు- ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

# కెసిఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు

- బిజెపి,రేవంత్ రెడ్డి మాత్రమే ఒక్కటే
- మోడీ ప్రాపకం కోసం రేవంత్ తంటాలు
- ఢిల్లీలో రాహుల్ అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్12:** గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గిరి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ- చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా నిజమాబాద్‌లో అరవింద్‌పై, మెదక్‌లో రఘునందన్‌పై, ఆదిలాబాద్‌లో నగేశ్‌లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. స్వయంగా ప్రధాని మంత్రి మోదీ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదు..? ఓటుకు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకదు కానీ ప్రధానిని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్ మెంట్ ఎలా దొరుకుతుంది..? బండి సంజయ్ బహిరంగంగానే రేవంత్ రెడ్డి పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్, బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటు-న్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు. బీజేపీలోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టు-న్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ రెడ్డిని నమ్మకండి.. కాంగ్రెస్ పార్టీని ఖతం చేసి బీజేపీలోకి పోతారు అని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తెలంగాణకు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సందర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు. ఏపీకి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 4వ ప్లేస్‌కు, జీడీపీలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13వ స్దానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువు. తెలంగాణ అప్పుల పాలైందని, తెలంగాణ ముఖ్యమంత్రిగా వెళ్తే దొంగలా చూస్తున్నారని తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకి అన్యాయం చేస్తున్నారు. 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకురాలే. ఆందప్రదేశ్‌లో ఉన్న టీ-డీపీ ఎంపీలు వేల కోట్లు- నిధులు తెచ్చుకున్నారు. నిధుల వరద ఆందప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుపోతున్నారు. పోలవరం, అమరావతి రాజధాని, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కు వేల కోట్లు-, బనకచర్లకు జాతీయ హోదా తెస్తుంటే మన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఒక్క రూపాయి కూడా తెలంగాణకు తేవట్లేదు. కాబట్టి తెలంగాణకి అసలైన శత్రువులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలే..? బీఅరెస్ పార్టీకి, కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి ఉంటే తెలంగాణకు ఈ గతి పట్టేదా. 45 సార్లు ఢిల్లీకి పోతే 4 సార్లు కూడా రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి బతుకు అలా ఉంది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

# తెలంగాణలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

- 36 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్
- ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్12:** తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఇక ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్ కుమార్‌ను నియమించింది. ఆయనకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీగా జె.శంకరయ్యను నియమించింది. తెలంగాణ భవన్ ముఖ్య కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బదిలీ చేసింది. సమాచార కమిషన్ సెక్రటరీగా భారతీ లకపతినాయక్‌ను నియమించింది. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా టి.వినయ్ కృష్ణారెడ్డిని బదిలీ చేసింది. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీగా రాజీవ్‌గాంధీ హనుమంతును నియమించింది.స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఈ నవీన్ నికోలస్‌ను బదిలీ చేసింది. ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌గా కె. శివకుమార్ నాయుడును నియమించింది. ఇక సాధారణ పరిపాలన శాఖ సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని బదిలీ చేసింది. జి. సృజనకి మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. వ్యవసాయ, సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్. శివశంకర్‌ను నియమించింది.




# హైటెక్స్ వేదికగా గద్దర్ అవార్డులు: దిల్‌రాజు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్12:** హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా ఈ అవార్డుల కార్యక్రమం జరగనుందని నిర్మాత దిల్‌రాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ పురస్కారాలపై ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాకు వెల్లడించారు. అహ్మదాబాద్‌లో చోటు-చేసుకున్న విమాన ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆ విషాదరకర ఘటనపై మౌనం పాటిస్తూ సంతాపం తెలిపారు. అనంతరం, అవార్డుల వివరాలు వెల్లడించారు 14 ఏళ్ల తర్వాత జరగనున్న అవార్డుల వేడుకను విజయవంతం చేయాల్సిన బాధ్యత ఎఫ్‌డీసీతోపాటు- ఇండస్ట్రీకీ ఉంది. ఈ నెల 14న సాయంత్రం 6 గంటలకు వేడుక ప్రారంభమవుతుంది. సమాచారశాఖ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సినీ అభిమానులకు చేరువవ్వాలని కోరుకుంటున్నాం. 2014 నుంచి 2023 వరకు.. బెస్ట్ ఫిల్మ్ (ఏడాదికి మూడు చొప్పు)కు సంబంధించిన హీరో, హీరోయిన్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌లు అవార్డులు అందుకుంటారు. ఉత్తమ చిత్రాలకుగానూ ఇలా నలుగురికి పురస్కారాలు ఇవ్వనుండడం తొలిసారి. అందరూ హాజరై, విజయవంతం చేయాలని కోరుతున్నా‘ అని పేర్కొన్నారు.

# క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారుల మృతి

- తల్లిదండ్రుల కన్నీరు మున్నీరు

**తొలి అక్షరం/మేడ్చెల్,జూన్ 12:** మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పరిధిలోని అరుంధతి నగర్ లో విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. మృతి చెందిన చిన్నారులు దుర్గా ప్రసాద్ (11), సుబ్రహ్మణ్యం(8)గా గుర్తించారు పోలీసులు. చిన్నారులు అరుంధతి నగర్ లో వుండే బంధువుల ఇంటికి వచ్చారు. నిన్న మధ్యాహ్నం ఇంటి నుంచి ఆడుకునేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడి శవాలుగా తేలడంతో తీవ్ర విషాదం చోటు-చేసుకుంది. అయితే చిన్నారుల కోసం కుటు-ంబ సభ్యులు వెతకగా ఆచూకీ లభించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చిన్నారుల కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో క్వారీ గుంతవైపు వెళ్లిన కొందరు వ్యక్తులు చిన్నారుల మృతదేహాలు నీటిలో తేలియాడడం చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు చిన్నారులు క్వారి గుంతలో శవాలుగా తేలడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు కుటుంబ సభ్యులు.

# గిరిజన సంప్రదాయ ఆరాధ్య దేవత వాజ్జయ్‌కీ బిందెలతో నీళ్లు పోయటం

● నర్సంపేట నియోజకవర్గ లంబాడి ఐక్యవేదిక యూత్ అధ్యక్షులు భూక్య సురేష్





తొలి అక్షరం/నెక్కొండ జూన్ 12: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మహబూబ్ నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని పంట పొలాలు ఎండిపోతున్న క్రమంలో వర్ష దేవతను ఆరాధించేటువంటి గిరిజన సాంప్రదాయ ఆరాధ్య దేవత అయిన వాజ్జయికు నీళ్లు పోసే సందర్భంగా లంబాడి ఐక్యవేదిక నియోజకవర్గ యూత్ అధ్యక్షులు భూక్య సురేష్ మాట్లాడుతూ పెళ్లి కానీ ఆడపడుచులు,ఆడవాళ్లు వాజ్జయి దేవత రైతులకు వర్షాలు సమకృద్ధిగా కురిసి పంట పొలాలు మంచిగా పండాలని, ఆరోగ్య దేవత అయిన వాజ్జయి దేవతను మెక్కి పంట సాగు చేయడం జరుగుతుంది. కావున ప్రస్తుతం మృగశిర కార్తి అయిపోయిన వెంటనే వర్షాలు పడాల్సి ఉండగా ఇప్పుడు వర్షాలు కురవకపోవడం. రైతులకు మెలికెత్తిన విత్తనాలు నష్టం జరిగే విధంగా ఉంది. కావున వర్షాలు సమృద్ధిగా, సకాలంలో కురవాలని మా దేవతను నీటి బిందుల తోటి లంబాడ ఆచార సంప్రదాయాల ప్రకారంశ ఆట,పాటలతో డప్పు ,సప్పులతో డ్యాన్సతో వేప చెట్టు కింద ఉన్న దేవతను నీళ్లు పోసి మొక్కి వర్షాలు పడేలా పంటలు పండేలా దేవతను పూజిస్తారు.ఇది గిరిజన సంప్ర దాయం ప్రకారంగా ప్రతి సంవత్సరం ఇలాగే చేస్తూ ఉంటారు. అని మాట్లాడడం జరిగింది భూక్య దేవి,మాలోతు అంబలి, సౌందర్య,అసలు,సుమలత,మంగమ్మ, చక్రి,ప్రమీల,అనితలు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

● మండల్ ఈగల్ సర్వీసెస్ కమిటీ అథారిటీ చైర్మన్ జి.సబిత



తొలి అక్షరం/రామన్నపేట జూన్ 12: బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి.సబిత ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ శిరీష పిలుపునిచ్చారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జరిగిన ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాల కార్మికుల పై లేబర్ డిపార్ట్మెంట్ స్పెషల్ డ్రైవ్ సందర్భంగా రామన్నపేటలో బైక్ మెకానిక్ వద్ద పనిచేసే కళ్లెం శివాజీ అనే బాల కార్మికుని గుర్తించి వారికి యజమానించి రూ.20,000/- రూపాయల పెనాల్టీ వేసి ఆ డబ్బులని బాల కార్మికునికి చెక్కు ద్వారా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్యంలో చదువు సరైన ఆహారం ఉన్నప్పుడే సమాజం లో బాలులు అభివృద్ధి అవుతారని ఆ విధంగా అభివృద్ధి అయితేనే దేశం అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భార్ సోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య, లేబర్ ఆఫీసర్ ప్రవీణ్ చంద్, జె.ప్రభాకర్, ఉయ్యాల హనుమంతు గౌడ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మామిడి వెంకట్ రెడ్డి, బర్ల డేవిడ్, అడ్వకేట్స్ పాల్వంచ జగతయ్య, నోముల స్వామి, దినేష్ కుమార్, సుక్క శ్రవణ్ కుమార్, రోసీ తామస్, కోనూరు శ్రీనివాస్, గడ్డం నరసింహ, కోర్టు సూపరిండెంట్లు రాజేంద్రప్రసాద్, నరేష్ కుమార్, మధులిక, పోలీసు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు సన్మానం

● పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకి వికలాంగుల హక్కుల పోరాట ఆధ్వర్యంలో సన్మాన సభకు లక్షలాదిగా తరలిరండి: గడ్డం కాశిం



తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 12: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక మంద కొమురమ్మ కాలనీలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశం వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విహెచ్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి గడ్డం ఖాసిం పాల్గొని మాట్లాడుతూ గౌరవ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరముల నుండి చేసిన అనేక సేవలను గుర్తించి దేశంలోనే గర్వించదగ్గ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డుని రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈ నెల 19న హైదరాబాదులో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారీ సన్మాన సభ జరగనుంది. ఈ సన్మాన సభకు జిల్లాలో ఉండబడిన వికలాంగులంతా అధిక సంఖ్యలో తరలివచ్చి సన్మాన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, మందకృష్ణ మాదిగ మన వికలాంగులకు ఆత్మబంధువుగా ఎంతో మేలు చేసి మనకు పెద్దదిక్కు గా నిలిచిన మన అన్న కు పద్మశ్రీ అవార్డు రావడం అందరికీ గర్వకారణం మనకోసం అంత త్యాగం చేసిన అన్న కు సన్మాన సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెలగోల వెంకన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జరిపోతుల నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి భూక్య వెంకన్న, గుగులోతు మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొలుగురి కుమార్, జిల్లా కార్యదర్శి బైగల్ల సహదేవ్, కొండ వెంకటేశ్వర్లు, బుడిగ శ్రీరాములు, గుర్రం ప్రభాకర్, గుండాల రవికుమార్, రుద్ర తిరుపతి, మాలోత్ చంద్రశేఖర్, జల్లె ఉపేందర్, సుమతి, రమాదేవి, రేణుక చెడుపాక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వన మహొత్సవంలో రామన్నపేట ఎంపీడీవో యాకూబ్ నాయక్



తొలి అక్షరం/రామన్నపేట జూన్ 12: వన మహొత్సవం కార్యక్రమంలో భాగంగా రామన్నపేట కొమ్మాయిగూడెం గ్రామాల్లో కూలీలు గుంటలు తీయుట పనులను రామన్నపేట ఎంపీడీవో యాకూబ్ నాయక్ పరిశీలించినారు ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేసినారు టార్గెట్ ప్రకారం ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనులు చేయించాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపిఓ వెంకన్న టెక్నికల్ అసిస్టెంట్ ప్రవీణ్ హరికృష్ణ పంచాయతీ కార్యదర్శులు సైదిరెడ్డి లావణ్య ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ మమత పాల్గొన్నారు

# క్రీడాకారులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు: తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

● క్రీడాకారుడు అథ్లెట్ రాయుడును అభినందించిన కేశంపేట మాజీ జెడ్పిటిసి



తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారని కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. తెలంగాణ మారాథాన్ 5కే రన్ పోటీలలో మేకగూడ గ్రామానికి చెందిన పసుపుల రాయుడు పాల్గొన్ని సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా క్రీడాకారుడు రాయుడు ని అభినందిస్తూ మెడల్ సర్టిఫికేట్ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించడం గొప్ప విషయమని రాయుడును స్ఫూర్తిగా తీసుకొని ఎంతో మంది క్రీడాకారులు ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని పేర్కొన్నారు. క్రీడల పోటీలలో పాల్గొన్న ప్రతి ప్రతి క్రీడాకారుడికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు.


# వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న రైతు ముంగుట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

● శాస్త్రవేత్తలు ఎడ్ల హరి, ఎం, మధు,జోగు కమలాకర్



తొలి అక్షరం/నెక్కొండ జూన్ 12: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నెక్కొండ మండలం లోని తోపనపల్లి, పెద్దకొర్పోలు గ్రామాలలో నిర్వహించటం జరిగినది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్.ఎడ్ల హరి, డాక్టర్ ఎం, మధు, డాక్టర్ జోగు కమలాకర్ మరియు శ్రీమతి ఎల్.సుహాసిని మండల వ్యసాయాధికారి ఏ. నాగరాజు, ఏఈఓ లు ఎన్ అరుణ్ కుమార్ ఏ. రాజేష్ పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు, వివిధ పంటలలో అధిక యూరియా వాడకం వల్ల కలిగే నష్టాలు ను, అలాగే వివిధ పంటలలో సాగునీరు పంట దశలను బట్టి వాడు విధానం తెలియచేశారు. ముఖ్యంగా వరి సాగు చేయు రైతులు వరి కి ముందుగా పచ్చిరొట్ట ఎరువులు జీలుగా, పెసర వంటి పంటలను సాగుచేసి నెలలో సేంద్రీయ కర్బనం మోతాదు పెంచాలి, వరి రైతులు ముఖ్యంగా వానకాలం నాట్లు ఆగస్టు 15 లోపు మరియు యాసంగి వరి నాట్లు జనవరి 26 లోపు వేసినట్లయితే పంటను వడగళ్ల వానలు , ఆకాలవర్షాలు నుండి కాపాడవచ్చును అని తెలియచేశారు, యాసంగి పంటలుగా ఆముదం, కుసుమలు , నూనెగింజల పంటల సాగును పెంచాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు గై లక్ష్మణ్ , కె,లక్ష్మారెడ్డి , బొడ్డుపల్లి యాదగిరి,జి. సతీష్ పాల్గొన్నారు.

# దంతాలపల్లి హైస్కూల్‌లో "పేరెంట్ టీచర్స్ సమావేశం






తొలి అక్షరం/దంతాలపల్లి జూన్ 12: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దంతాలపల్లి లో తల్లిదండ్రుల సమావేశం ప్రధానోపాధ్యాయులు పి వేణుమాధవ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వేసవి సెలవుల అనంతరం గురువారం రోజు నుండి పాఠశాల పునః ప్రారంభం అయ్యిందని, తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు ప్రతిరోజు క్రమంగా పంపాలని తెలియజేయడం జరిగింది. 2025 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో మన పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో మొదటి, తృతీయ ర్యాంకులు సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టలు నిలబెట్టారని ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, అర్హత అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలియజేశారు. అనంతరం గౌరవ స్థానిక తహసిల్దార్ సునీల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు ఎంతో చక్కగా విద్యను అందిస్తున్నారని ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి పేరెంట్ టీచర్ మీటింగ్ కు హాజరుకావాలని సూచించడం జరిగింది.పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వివేక్ రామ్ చేతుల మీదుగా శాలువాలు మెమెంటో లతో సత్కరించారు. అనంతరం తహసిల్దార్ మరియు ఎంపీడీవో, ఏ ఏ పీ సి చైర్పర్సన్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు నూతన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీదేవి, మంజుల, శ్రావణ్ కుమార్ , స్టాఫ్ సెక్రటరీ సురేందర్ గుప్త మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిఐటియు పోరాట ఫలితమే మున్సిపాలిటీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లింపు



తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 12:మున్సిపాలిటీ కార్మికులు ఐదు నెలల పెండింగ్ విత్తనాలు చెల్లించాలని గత నెల రోజులుగా సిఐటియు మరియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అనేకసార్లు మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తో యూనియన్ నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, కాంపల్లి శ్రీనివాసు గురువారం చర్చలు జరపగా ఐదు నెలల వేతనాలు చెల్లించడం జరిగినది.ఈ సందర్భంగా కమిషనర్ కి ప్రత్యేక ధన్యవాదాలు.ఈ కార్యక్రమంలో పార్నంద కృష్ణ,పుష్పరాజ్,రాము, విజయ్, కాగితం శీను, సైదులు, ఇమ్మడి పద్మ, ఆవుల ఈరన్న, సుజాత జానీ తదితరులు పాల్గొన్నారు.

# విమానం ప్రమాదానికి గురి కావడం చాలా బాధాకరం

- ఉప్పరి గడ్డ మాజీ సర్పంచ్ చందు నాయక్



తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12: గుజరాత్ అహ్మదాబాద్ లో ఈ రోజు జరిగిన గోర విమాన ప్రమాదం దిగ్భ్రాంతి కి గురి చేసిందని ప్రమాదం లో మరణించిన మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు భగవంతుడు శక్తి ప్రసాదించాలని కోరుతున్నాను. ప్రమాదం లో 169 మంది భారతీయులు, 53 మంది ఇంగ్లాండ్ పౌరులు, 7 మంది పోర్చుగల్ పౌరులు, 1 కెనడియన్ పౌరుడు, 12 మంది విమాన సిబ్బంది మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన ఘటన పై కేంద్రం తక్షణమే చర్యలు తీసుకొని బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలనీ కోరారు.

# తొగరు విహాన్ యాదవ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



తొలి అక్షరం/నెక్కొండ జూన్ 12: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలోని తొగరు నవ్య-శ్రీనివాస్ కుమారుడైన విహాన్ యాదవ్, పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నారున్ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతల వేణుగోపాల్ గౌడ్,ఆత్మకూరు శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్, గంగపూరి చంద్రమౌళి గౌడ్ మాజీ డైరెక్టర్, కోయ్యడ ఐలయ్య గౌడ్ , కొయ్యడ రాజు గౌడ్ , గంగపురి రాము గౌడ్, ఆత్మకూరి ఎర్ర సారయ్య, ఆత్మకూరి సారయ్య, అన్న బోయిన రాజు, బొడ్డుపల్లి యాకయ్య, తొగరు రాజు పడాల రాజు, బత్తిని ఎల్లయ్య, గజ్జల సంపత్,భానోతు వెంకన్న తదితర గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన పిఏసిఎస్ చైర్మన్ మారం



తొలి అక్షరం/నెక్కొండ జూన్ 12:వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన పాస్టర్ ఈదుల టైటస్ , నూతన గృహప్రవేశనికి హాజరై దంపతులిద్దరికీ శుభాకాంక్షలు తెలియజేసిన. నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, రాష్ట్ర గురుకుల సలహాదారులు గడ్డం రమేష్,మాచర్ల రాజేందర్, ఈదుల జాన్సన్, కనకం భరత్ కుమార్, సింగం రోహిత్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న బెల్లం, పటిక పట్టివేత

తొలి అక్షరం/దంతాలపల్లి జూన్ 12: మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని ఆగాపేట గ్రామం నుంచి నిదానపురం గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న 4.50 క్వింటాల బెల్లం, 50 కిలోల పటిక పట్టుకుని ,ట్రాక్టర్ సీజ్ చేసామని, నిదానపురం గ్రామానికి చెందిన లింగయ్య, ప్రభాకర్,జలంధర్, ఉదయ్‌లపై కేసు నమోదు చేసామని ఎస్సై పిల్లల రాజు తెలిపారు.





# విద్యుద్ఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలు...

తొలి అక్షరం/రామన్నపేట జూన్ 12:యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, లక్ష్మాపురం గ్రామానికి చెందిన బజ్జూరి బుచ్చయ్య లక్ష్మాపురం గ్రామంలో వాటర్ మ్యాన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనం మీద, విద్యుత్ తీగల మీద కూలడం వల్ల, ఆ గ్రామానికి నీటి సరఫరా చేసే మోటారు కనెక్షన్ ఆ లైనుకే ఉండడం వల్ల మంగళవారం రోజు స్కూలు భవనం, విద్యుత్ తీగల మీద పడ్డ చెట్టును కొడుతుండగా, కరెంట్ షాక్ కొట్టి అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా, ఆసుపత్రి వాళ్ళు నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళమని చెప్పగా, నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అక్కడి డాక్టర్లు పరిశీలించి హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తీసుకుని పొమ్మన్నారు. కానీ సత్వర చికిత్స కోసం నల్గొండలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో జాయిన్ అయ్యి చికిత్స పొందుతున్నాడు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్యా: మెదక్ డీఈవో రాధాకిషన్





తొలి అక్షరం/పాపన్నపేట జూన్ 12: విద్యార్థుల తల్లితండ్రులు గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలని మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్ పేర్కొన్నారు.గురువారం గాజులగూడెం ప్రాథమిక పాఠశాల పున:ప్రారంభం సందర్భంగా పాల్గొన్నారు. ఆవరణలో మొక్కలు నాటి,విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ అందజేశారు.మెదక్ డీఈవో మాట్లాడారు.ప్రభుత్వ బడిలో ప్రతిభ గల్గిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యా బోధన ఉంటుందన్నారు.విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం పుస్తకాలు, దుస్తులు అందజేస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా ఎంఈవో ప్రతాప్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సాయిసిరి, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, వేణుగోపాల్,సాయిలు చారీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అంజు మల్లేశం, ఏడుపాయల మాజీ చైర్మన్ బాలాగౌడ్ తదితరులు ఉన్నారు.

# బుద్ధిఉన్నోడు ఎవడన్న కాంగ్రెసులో చేరుతాడా..?

**- ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ బుద్ధిన్నోడు ఎవడన్న కాంగ్రెస్ లో చేరుతాడా...? రేవంత్‌కు సీఎం సీటు ఎవరు గుంజుకుంటారో నని భయం పట్టుకుంది. రేవంత్ ముఖం చూడడానికి రాహుల్ గాంధీ కూడా ఇష్టపడుతలేడు.గంధమల్లను తెచ్చిందే కేసీఆర్. కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టుంది కాంగ్రెస్ పాలన.కేసీఆర్ మీద అక్కసుతోనే నోటీసులు ఇచ్చారు అంటున్న బిక్షమయ్య గౌడ్.



# బడి షురువయ్యింది.



తొలి అక్షరం/రామన్నపేట జూన్ 12:ఎండాకాలం సెలవులకుమంగళం చెప్పడానికిబయలెల్లిన వానాకాలాన్ని మనసులోనే తిట్టుకుంటూకలర్ కలర్ యూనీఫాముతోభుజాన పుస్తకాల బ్యాగుచేతిలో వాటర్ బాటిల్తోచదువుల కుస్తీకి బయలెల్లినముద్దు ముద్దు పిల్లలనుచూసిన మనస్సు కలుక్కుమంది..బస్తాలు మోసే హమాలినిగుర్తు చేసేలావీపులో చదువుల బరువునుమోస్తూ వంగిపోతున్నఆ పసివాళ్ళు



చదువులుఆమోదించుదామా?లేకప్రత్యామ్నాయ చదువుల కోసంఆ పాత కాలపు చదువుల కోసంగొంతు విప్పుదామా?మార్కులు, ర్యాంకులపద్మవ్యూహంలోచిక్కి విలువలు, విజ్ఞానం లేని చదువులతో కొలువులే అంతిమ గమ్యంగాకంఫర్ట్ లైఫేఅంతిమ లక్ష్యంగాదూసుకెళ్తున్నఈ డిజిటల్ యుగపుజనరేషన్ను చూస్తుంటేఈ చదువులు నిజంగాచదువే చెబుతున్నాయాఅనే ఆలోచనలుచుట్టుముడుతుంటేఆ కాలపు చదువులుఆ కాలపు బడులుగుర్తుకొచ్చాయ్..గాలి జొరబడని గదుల్లోదేశ భవిష్యత్తును బందించిమట్టితో మనుష్యులతో అనుబంధం లేని మిషన్లను తయారుచేసే ఆ చదువులు కాదుఆ బడులు కాదుమనుష్యులను మానవత్వమున్నమనుష్యులను అందించే ఆ కాలపు బడులు కావాలి..ఆ కాలపు చదువులు కావాలి..చిరు ప్రకంపనలకే చిగురుటాకుల వణికిపోయే వెన్నెముక లేని తరాన్ని అందిస్తున్నఈ కాలపు చదువులు కాదుసమస్యలు సుడిగుండాలైపెను తుఫానులై చుట్టుముట్టినబెదరని, చెదరని ఉక్కులాంటి తరాన్ని సృష్టించే చదువులు కావాలి..ఆ పాత చదువులు కావాలి..ఆ పాత బడులు కావాలి..కుల,మతమడగనివిద్వేషం తెలియనిఆ పసితనంఆ బాల్యం చెదరిపోకుండా చూడాల్సింది పోయికాంట్రావర్సీ టాపికులతో చిన్న మెదళ్ళలో విషం నింపుతూఫౌండేషన్లోనే గోడలు నిర్మించేఆ విధ్వేషపు పాఠాలు కాదుకావలసింది..శాస్త్రీయంగా ఆలోచించేమనిషిని,ప్రకృతిని ప్రేమించమని చెప్పే బడులు కావాలి..ఆ పాత బడులు కావాలి..ఆ కాలపు చదువులు కావాలి..హీరోలను విలన్లుగావిలన్లను హీరోలుగాచిత్రించే పాఠాలుచిట్టి మెదళ్ళకు బలవంతంగా ఎక్కిస్తుంటేనిజమేదోఅబద్ధమేదోతెలియని తరం ఉదయిస్తుంటేభవిష్యత్తు భారతంఏ దిశలో పయనిస్తుందోఎవరు చెప్పలేరేమో?ఎవరూ ఊహించలేరేమో?దిగులుగా ఉంది.. ఆలోచవ చేయని రోబోలనుతయారుచేసేబట్టీ చదువులు మాయమ య్యేదెప్పుడో..మెదళ్ళకు పని చెప్పేఆ కాలపు చదువులు ప్రత్యక్షమయ్యేదెప్పుడో?

–డాక్టర్ ఫిరోజ్ కాకతీయ యూనివర్సిటీ వరంగల్

# నిరుపేదల ఇంటి స్థలాలు కబ్జా



తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 12:మహబూబాబాద్ పట్టణంలోని ఫాతిమా హైస్కూల్ వెనుక నిరుపేదలకు దాదాపు 15 ఏళ్ల క్రితం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు నిరుపేదలకు ఇంటి స్థలాలకై 80 చదరపు గజముల చొప్పున ఇంటిస్థలాలు ఇవ్వడం జరిగినది.ఆ స్థలాలను డబ్బులు లేని పేదవాళ్లు భవిష్యత్తులో ఇల్లు కట్టుకుందామని అలాగే స్థలాలను ఉండనివ్వడంతో, “శనిగపురం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఒక ముఠా”గా ఏర్పడి అక్కడి ప్లాట్లను అక్రమంగా అమ్మడం మొదలుపెట్టారు.తమ ప్లాట్ల దగ్గరికి వస్తే ఈ నెంబర్ కాదంటూ వాళ్ళని మభ్య పెట్టడం, వాళ్ళు కచ్చితంగా ఇదే ప్లాట్ అన్నప్పుడు వాళ్లని బెదిరించడం, వాళ్ల మీద దౌర్జన్యం చేయడంతో కొందరుభయపడి ప్లాట్లను వదులుకోవడం జరిగింది.ఫాతిమా స్కూల్ వెనక పట్టాలు ఉండి, ఇంటి స్థలాలు అక్రమణకు గురైన పేదవాళ్లు భయపడకుండా,తమపట్టా కాగితాలతో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లలో ముఠాపై ఫిర్యాదు చేయాలని ముస్లిం జెఏసి తరఫున కోరుతున్నాము. బాధితుల తరఫున ముస్లిం జేఏసీ పోరాడుతోంది.అక్కడ ఇంటి స్థలాల లబ్ధిదారులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు.అందరూ పేదవాళ్లే .కొన్ని ముస్లింల ప్లాట్లు కూడా ఆక్రమించుకొని అమ్ముకున్న విషయం ముస్లిం జేఏసీ దృష్టికి వచ్చింది.అలాంటి వారిపై త్వరలోనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయబోతున్నాం. వారిని అరెస్టు చేసి విచారించాలని మహబూబాబాద్ టౌన్ పోలీసు వారిని తెలంగాణ ముస్లిం జేఏసీ తరఫున విన్నపించుకుంటున్నాం..అహ్మద్ ఖాన్.రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ.ముస్లిం సంఘాల జేఏసీ.

# బీసీలు అన్ని రంగాలలో రాణించాలి: బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ

- **బీసీలు తమ హక్కుల సాధన కొరకు ఏకం కావలసిన సమయం ఆసన్నమైంది రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్**
- **షాబాద్ మండలంలో బీసీ సేన మండల కమిటీల ఏకగ్రీవ ఎన్నికఎన్నిక**



తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12: రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం బీసీ సేన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సేన అధ్యక్షులు బర్క కృష్ణన్న జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు చంద్రశేఖర అప్ప మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ రిటైర్డ్ టీచర్ స్వామి శ్రీశైలం మాజీ సర్పంచ్ లింగం రాజు మహేందర్ మల్లేష్ వివిధ గ్రామాల అధ్యక్షులు మాజీ సర్పంచులు తెలంగాణ ఉద్యమకారులు గ్రామాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీలకు గత 30 సంవత్సరాల నుంచి ఆర్ కృష్ణ అన్న చేసిన సేవలను కొనియాడారు బీసీలకు అండగా ఉండి విద్యార్థులకు సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేసిన ఘనత ఆర్ కృష్ణ అన్నకి దక్కిందని అన్నారు హాస్టల్లో చదువుకుని మంచి ఉద్యోగాలు సాధించి వారు దేశ విదేశాల్లో ఈరోజు ఉన్నారంటే అది ఆర్ కృష్ణ అన్న బీసీలకు సాధించి పెట్టిన ఘనత అన్నారు మనం కూడా బీసీలను అన్ని రంగాలలో ఏకతాటి పైకి తీసుకొచ్చి రాజ్యాధికారం సాధించే విధంగా బీసీ సేన కృషి చేస్తుందని అన్నారు.



# మహబూబాద్ జిల్లా వ్యాప్తంగా పెద్ద పండుగలా జరుపుకున్న డాక్టర్ వివేక్ పుట్టినరోజు వేడుకలు

- **ఆయన అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు ఈ పుట్టినరోజు**
- **ప్రజల గుండెలో దేవుడై నిలిచిన డీఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్.**
- **జన్మదిన కానుకగా నిరుపేద కుటుంబానికి అండగా ఇల్లు కట్టించిన డాక్టర్ వివేక్.**
- **జననేతకు జేజేలు పలికిన జనం**
- **మాట ఇచ్చారు నిలబెట్టుకున్నారు.**







మరిపెడ జూన్ 12(తొలి అక్షరం): ప్రజల సేవే ప్రధాన కర్తవ్యంగా సేవలందిస్తున్న కిసాన్ పరివార్ సీఈవో, డీఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ గురువారం డోర్నకల్ మండలంలోని హూన్యతండ గ్రామంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీకాంత్ చొరవతో నిరుపేద కుటుంబానికి చెందిన భూక్యా రవి తండ్రి దేవ ఇంటిని చూసి డాక్టర్ వివేక్ మనసు చలించి పోయింది, వెంటనే స్పందించిన జననేత డాక్టర్ వివేక్ నెల రోజుల్లో తన పుట్టినరోజు సందర్భంగా గూడు లేని నిరుపేద కుటుంబానికి అండగా ఉంటూ 1,50,000 రూపాయలతో నూతన ఇల్లును కట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జీవితంలో గుర్తుండిపోయే క్షణం ఈ జన్మదిన సందర్భంగా నాకు బెంజి కారు ఇచ్చిన సంతోషం లేదు కానీ, నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించినందుకు చాలా సంతోషంగా తృప్తి పడుతున్నానని ఆయన అన్నారు. ముందు ముందు మనమే కాకుండా మనతోపాటు సమాజాన్ని అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తానని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం అని ప్రజాసేవ చేయడంలో డోర్నకల్ నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు సేవలు అందిస్తానని అన్నారు.ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తానని బహుజనమేధావి డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ అన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి కేక్ ను పంచారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు మాలోత్ శాంతి కుమార్, కేలోత్ సాయికుమార్, గూగులోత్ సూర్య ప్రకాష్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, కిసాన్ పరివార్ సిరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు నాయక్, మరిపెడ మండలం కోఆర్డినేటర్లు శ్రీశైలం ప్రవీణ్ కుమార్ వారికి సోమన్న రాంపురం వెంకన్న పెసర కరుణాకర్ జిల్లా నాయకుడు భయ్యా సోమన్న, నాయకులు భూక్యా రవి, బోడ నరేష్,మహేష్,భూక్యా చంటి, యుగెందర్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ,భూక్యా సేవాలల్, డివై గిరి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# అసంపూర్ణంగా నిర్మాణమైన రామన్నపేట స్మశాన వాటిక: నకిరేకంటి నరసింహ



తొలి అక్షరం/రామన్నపేట జూన్ 12: రామన్నపేట పట్టణ కేంద్రంలో ఉన్న స్మశాన వాటిక నిర్మాణం పేరుతో ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్లు చేతులు కలుపుకొని తూతు మంత్రంగా నిర్మాణం చేసి చేతులు దులుపుకున్నారు స్మశాన వాటిక వద్ద దహన సంస్కారాలు అయిన తర్వాత స్నానం చేయడానికి నీళ్లు లేక నీటి పైపులు చెడిపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గత ప్రభుత్వం పట్టణంలో లక్షలాది రూపాయలు వేచించి వైకుంఠధామాలను ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలను కల్పించిన తరుణంలో రామన్నపేట పట్టణ కేంద్రంలో వైకుంఠధామాలను ఏర్పాటు చేశారు కానీ ఇప్పుడు అసంపూర్ణంగా ఉన్న పట్టించుకునే నాధుడే లేడు ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు ఇప్పుడు చూడవలసిన బాధ్యత అధికారులపై ప్రజాప్రతినిధులపై ఉంది కానీ రామన్నపేట పట్టణ కేంద్రంలో ఉన్న వైకుంఠధామం నిర్మాణ విషయంలో అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గాని ఎందుకు సవితి తల్లి ప్రేమ చూపిస్తుందో అర్థం కాని పరిస్థితి ఉందని పలువురు ప్రజలు బహిరంగ విమర్శలు చేస్తున్నారు పట్టణ కేంద్రంలో ఉన్న స్మశాన వాటిక ఉంది కానీ నీళ్లు లేక స్నానం చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు శుభ్రంగా లేని పరిస్థితి దాపరించిందని ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నాము

# పేదవాడి సోంతింటి కలను నెరవేర్చుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**- బీర్ల ఐలయ్యకు సంతోషంగా ధన్యవాదాలు తెలుపుతున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు**

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12: తెలంగాణ ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గానికి 4000 ఇండ్లను తెచ్చి పేదవాడి సోంతింటి కలను నెరవేర్చినందుకు ఆలేరు ప్రజలు బీర్ల ఐలయ్యకు సంతోషం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు గురువారం రోజు ముగ్గు పోయడం జరిగింది.ఆలేరుకాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్ ఆధ్వర్యంలో 4 వార్డులో ఎండి మతిన్. 8వ వార్డులో దేవసాని మాధవి,ఎలగందుల పావని. 9వ వార్డులో పిండం మమత,తదితరులు ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో హౌసింగ్ డి ఈ , మున్సిపల్ కమిషనర్, వార్డ్ ఆఫీసర్స్ ,కాంగ్రెసు పార్టీ నాయకులు కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి,పాము అనిత,ఎగిడి శ్రీశైలం, మల్లెల శ్రీకాంత్, జట్ట సిద్ధులు, కాసుల భాస్కర్,ఎండీ సలీం, విద్యాసాగర్, ఉదయ్, కొన్న మల్లేష్,కృష్ణ,ఇతరులు పాల్గొన్నారు.





# అడుగుల్లో ఆనందం... అభినయంలో ఆరోగ్యం..

**● రాక్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమం.. ● నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న చిన్నారులు ● ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీదేవి డ్రామా కంపెనీ కొరియోగ్రాఫర్ అశోక్ మాస్టర్, వి ఎస్ డాన్స్ స్టూడియో శివ మాస్టర్, తదితరులు ● కామెడీ స్కిట్లతో అలరించిన జబర్దస్త్ నటుడు షేర్ ఖాన్, డ్రామా జూనియర్స్ కంటెస్టెంట్స్ అన్విక, ప్రణీత్, సుహానాలు ● ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసిన నిర్వాహకులు అన్వర్ మాస్టర్**







**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12:** అడుగుల్లో ఆనందం... అభినయంలో ఆరోగ్యం చిన్నారులు డాన్స్ చేయడం అనేది కేవలం ఒక వినోదం మాత్రమే కాదు, అది వారి శారీరక, మానసిక, సామాజిక వికాసానికి తోడ్పడే ఒక అద్భుతమైన మార్గం. ప్రతి కదలికలో ఆనందాన్ని ప్రతి అడుగులో ఉత్సాహాన్ని నింపుకుంటూ చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎందరినో ఆకట్టుకున్నాయి. రాక్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరంలో డాన్స్ మెలకువలు నేర్చుకున్న చిన్నారులతో శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. షాద్ నగర్ పట్టణంలోని సరస్వతి శిశు మంది పక్కన ఉన్న యోగ కేంద్రంలో రాక్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు డాన్స్ మాస్టర్ అన్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈటీవీలో ప్రసారమయ్యే శ్రీదేవి డ్రామా కంపెనీ కార్యక్రమం కొరియోగ్రాఫర్ అశోక్ మాస్టర్, వి ఎస్ డాన్స్ స్టూడియో శివం మాస్టర్, ఇమ్రాన్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరై నటరాజ విగ్రహం ముందు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు తమ నృత్య ప్రదర్శనతో చూపర్లను ఆకట్టుకున్నారు. ప్రత్యేకంగా పుష్ప సాంగ్ తో చేసిన డాన్స్ అందర్నీ అలరించింది. అదేవిధంగా జబర్దస్త్ నటుడు షేర్ ఖాన్, డ్రామా జూనియర్స్ కంటెస్టెంట్స్ అన్విక, ప్రణీత్, సుహానా లు తమ కామెడీ స్కిట్లతో కార్యక్రమాన్ని అధ్యంతం రక్తి కట్టించారు. ఈ సందర్భంగా మాస్టర్లు మాట్లాడుతూ... ఈ వేసవి శిబిరంలో శిక్షణ పొందిన చిన్నారులు అధ్యంతం ఎంతో ఆకట్టుకున్నారని చిట్టి చిట్టి పాదాలు చిందులేసే అడుగులతో, ముద్దుల కి రూపాలతో నృత్య ప్రదర్శన చేయడం అభినందనీయమని కొనియాడారు. రాక్ డాన్స్ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు టీవీ కార్యక్రమాలలో సైతం రాణిస్తున్నారని, గత ఐదు సంవత్సరాలుగా డాన్స్ అకాడమీ నిర్వాహకులు అన్వర్ ఎక్కడి చిన్నారులకు ఎన్నో వైవిధ్యమైన నృత్య ప్రదర్శనలు నేర్పిస్తుండడం చాలా గొప్ప విషయం అన్నారు. ముఖ్యంగా చిన్నారులు డాన్స్ చేయడం వల్ల శారీరకంగా మానసికంగా ఎంతో దృఢంగా తయారవుతారు అన్నారు. రోజంతా టీవీలు ఫోన్లకు హత్తుకుపోయే ఈ రోజుల్లో డాన్స్ పిల్లలకు ఒక మంచి శారీరక శ్రమను అందిస్తుందని, మానసిక, భావోద్వేగా ప్రయోజనాలు కలుగుతాయని, శరీరాన్ని మాత్రమే కాకుండా మనసును కూడా ఉత్తేజపరుస్తుందన్నారు. అదేవిధంగా చిన్నారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ... తమ పిల్లలు డాన్స్ లో ఉత్తమ ప్రదర్శన కనబరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. శిక్షణ పొందిన చిన్నారులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, చిన్నారుల తల్లి దండ్రులు, చిన్నారులు, నిర్వాహక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం గ్రామంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12:** రంగారెడ్డి జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ పాపారావు ఆదేశానుసారము, షాద్ నగర్ డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బూర్గుల ఏరియా, సబ్ సెంటర్ అన్నారం గ్రామంలో ,డాక్టర్ రాఘవేందర్ ఆధ్వర్యంలో టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు మాట్లాడుతూ టి.బి అనేది మైకో బ్యాక్టీరియా ట్యూబర్ క్లోసిస్ అనే సూక్ష్మ క్రిమి వలన వ్యాపిస్తుందని చెప్పారు. టీ.బి వ్యాదిగ్రస్తులు దగ్గినప్పుడు మరియు తుమ్మినప్పుడు వారి యొక్క తుంపర్ల ద్వారా గాలిలో వ్యాప్తి చెంది ఇతరులకు టీ.బీ వ్యాధి వస్తుందని తెలియజేశారు. **టి.బి.లక్షణాలు:** 1). రెండు వారాలకు మించి దగ్గు మరియు జ్వరము ఉండడం. 2). రాత్రిపూట చెమటలు పట్టడం. 3). ఆకలి మరియు బరువు తగ్గటం. 4). చాతిలో నొప్పి మరియు తగ్గినప్పుడు రక్తం పడటం. ఈ లక్షణాలు ఉన్న వారందరూ కూడా గల్ల పరీక్ష మరియు ఎక్స్ రే పరీక్ష చేయించుకున్నట్లయితే టీ.బీ వ్యాధి ఉన్నది లేనిది తెలుస్తుంది అని జె. శ్రీనివాసులు తెలియజేశారు. పై లక్షణాలు ఉన్నవారికి గల్ల పరీక్ష మరియు ఎక్స్ రే పరీక్షలు ఉచితంగా ప్రభుత్వాసుపత్రిలో చేస్తారని చెప్పారు. ఎవరికైనా టీ.బీ ఉందని పరీక్షలో తేలినట్లయితే వారికి ప్రభుత్వమే దాదాపు 8 వేల రూపాయల విలువ గల మందులు ఉచితంగా ఇస్తారని, ఆ మందులు రెగ్యులర్ గా 6 నెలలు వాడినట్లయితే టీ.బి వ్యాధి తప్పకుండా నయమవుతుందని హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు తెలియజేశారు. అలాగే ప్రభుత్వము టీ.బీ రోగం ఉన్నవారికి మంచి పోషకాహారము తీసుకోవాలని ఉద్దేశముతో పేషెంట్ యొక్క ఖాతాలో ప్రతినెలా 1000 రూపాయలు వేస్తారని చెప్పారు. ఈ 1000 రూపాయలతో పేషెంట్ వారు బియ్యం, పప్పు దినుసులు, గుడ్లు, పాలు మరియు తాజా కూరగాయలు కొనుక్కోవడానికి ఉపయోగించాలని చెప్పారు. టీ.బీ రోగస్తులు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి, క్రమం తప్పకుండా మందులు కచ్చితంగా వాడాలి అని హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు తెలియజేశారు. ఈ టీ.బి ముక్త భారత్ అభియాన్ ప్రోగ్రాంలో ఈరోజు 152 మందికి ఓ.పి చూడడం జరిగిందని , 64 మంది కి టీ.బీ సస్పెక్టెడ్ కేసులుగా గుర్తించి వారిలో 36 మందికి గళ్ళ పరీక్షలు ట్రూ నాట్ మిషన్ ద్వారా చేయడం జరిగిందని మరియు 15 మందికి ఎక్స్ రే పరీక్షలు కూడా చేయించడం జరిగిందని జె.శ్రీనివాసులు తెలియజేశారు.అలాగే అక్కడకు వచ్చిన వారికి హెచ్.ఐ.వి మరియు ఎయిడ్స్ గురించి వ్యాధి ఎలా వస్తుంది? ఏ విధంగా వ్యాపిస్తుంది అని, ఎయిడ్స్ రాకుండా ఉండాలి అంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా తెలియజేశారు . తదుపరి డాక్టర్ రాఘవేందర్ మాట్లాడుతూ టీ.బీ లక్షణాలు ఉన్న వారందరూ కూడా తప్పకుండా గల్ల పరీక్ష మరియు ఎక్రే పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం ఇచ్చే ఖరీదైన ఉచిత మందులు వాడినట్లయితే టీ. బి తప్పకుండా నయం అవుతుందని తెలియజేశారు. అలాగే మీ గ్రామంలో ప్రతిరోజు ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారి డాక్టర్ శ్రీ లలిత వస్తారు , వీరితో బీపీ మరియు షుగరు పరీక్షలు చేయించుకొని తగిన మాత్రలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బూర్గుల డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ జయప్రకాష్ , ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ శ్రీ లలిత, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, పిహెచ్ఎన్ మహేశ్వరి, ఎం పి హెచ్ ఈ ఓ శ్రావణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ అమృత, టి.బి సూపర్వైజర్లు షఫీ మరియు రవికుమార్, ల్యాబ్ టెక్నీషియన్ వెంకట ముని, ఐ సి టి సి సెంటర్ శ్యాంసుందర్, మల్లేష్ , హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్, ఏఎన్ఎం నిర్మల మరియు ఆశలు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదవాలి... ఉన్నతంగా ఎదగాలి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**● కుంట బడిలో బడిబాట కార్యక్రమం..**

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే శంకర్, ఎంఈఓ మనోహర్ లు**

**● విద్యార్థులకు నోట్ బుక్స్, బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ.**

**● పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సహం అందజేత**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తుందని, విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి బాట కార్యక్రమంలో భాగంగా గురువారం షాద్ నగర్ పట్టణంలోని కుంట బడిలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, నోట్ బుక్స్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎంఈఓ మనోహర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు సాదరంగా ఆహ్వానించి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తుందని అన్నారు. అందుకు తగ్గట్లుగా విద్యార్థులు ఇష్టంగా చదివి ఉన్నతంగా రాణించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ముఖ్యంగా గత ప్రభుత్వ ఆయాంలో విద్య వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టించారని ఆయన గత ప్రభుత్వ తీరును తీవ్రస్థాయిలో విమర్శించారు. ఉన్నత విద్యతోనే మన జీవితాలు మారుతాయని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉపాధ్యాయులు బోధించే బోధనలను అర్థం చేసుకొని ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని, ప్రయోజకులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రైవేటు రంగ పాఠశాలలో మిడిమిడి జ్ఞానంతో ఉన్న అధ్యాపకులే ఉంటారని, ప్రభుత్వ రంగ పాఠశాలలో ఉన్నత విద్యను అభ్యసించిన అధ్యాపకులే ఉంటారని, ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అని విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ప్రవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తుండడంతో సత్ ఫలితాలు వస్తున్నాయని, 24-25 పది ఫలితాల్లో మన నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కనబరిచిన మార్కులు అందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. ఇలాంటి ఫలితాలు సాధించిన విద్యార్థులను చూస్తే చాలా సంతోషంగా ఉందని, పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొనే అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను సహితం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో కుంట బడిలో చదివి 10 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ఎమ్మెల్యే శంకర్ అందజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు రామ్ చరణ్ కు 3000ల నగదును, ఆర్ గణేష్ కు 2500ల నగదును, స్నేహ, శివ, మనోహర్ లకు 1500 చొప్పున నగదు బహుమతులను అందజేసి వారిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా 25 -26 విద్యా సంవత్సరానికి గాను పలువురు విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలు నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బాబర్ ఖాన్, తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, యువ నాయకులు కొప్పునూరి ప్రవీణ్, ఖదీర్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల బ్రిక్స్‌ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్యారా లీగల్ వాలంటీర్ శ్రీశైలం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12:** ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామంలోని తిరుమల బ్రీగ్స్ ఇటుక తయారీ కేంద్రంను ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం(తేదీ:12-06-2025)నాడు భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంబంధించి ప్యారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం ఆకస్మికంగా సందర్శించి, రైడ్ నిర్వహించడం జరిగింది. అక్కడ పనిచేసే మొత్తం 20 కుటుంబాలు ఉన్నాయి. మిగితా వారందరూ వెళ్ళిపోయారు. వారికి సంబందించిన వారి కుటుంబాలతో మాట్లాడి, వారు పనులు చేస్తూ ఇక్కడే జీవనం సాగిస్తే మాత్రం పిల్లలను పాఠశాలకు పంపించాలని తెలిపి, అక్కడి వారందరికీ బాల కార్మిక చట్టాలు, వేతన చట్టాలు, వివరించి, వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, సదుపాయాలపై పరిశీలించడం జరిగింది.

## విశ్రాంత సైనికునికుడు కొప్పుల కృష్ణారెడ్డి మృతదేహానికి నివాళులు

**- అర్పించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం కొండగడప గ్రామంలో కొప్పుల శ్రీకర్ రెడ్డి తండ్రి కొప్పుల కృష్ణారెడ్డి రిటైర్డ్ ఆర్మీ మరియు బ్యాంకు ఆఫీసర్ మరణించారు.కృష్ణారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్.వీరివెంటా కాంగ్రెసు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మండల గ్రామ కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు కేంద్రీకృత రైతు నమోదు ప్రక్రియ సద్వినియోగం చేసుకోవాలి

**- వ్యవసాయ విస్తరణ అధికారి సరిత**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12:** యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు (ఎం) మండలంపల్లెర్ల గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో కేంద్రీకృత రైతు నమోదు ప్రక్రియ చెయ్యడం జరిగింది. పల్లెర్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సరిత మాట్లాడుతూ కేంద్రీకృత రైతు నమోదు ప్రక్రియ అంటే, రైతులందరినీ ఒకే ప్లాట్‌ఫామ్ ద్వారా నమోదు చేసి ఆధార్‌తో అనుసంధానించబడి, రైతులకు విశిష్ట గుర్తింపు కార్డులను అందించడం. ఈ నమోదు ద్వారా, రైతులు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు అర్హులుగా గుర్తించడం. కావున రైతులందరూ ఫార్మార్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రతి రైతు దీనిలో భాగం కావాలని పల్లెర్ల రైతు వేదికలో ఈ ప్రక్రియ జరుగుతున్నందున కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్,ఆధార్ కార్డులో ఫోన్ నెంబర్ లింక్ గల మొబైల్ ఫోన్ తీసుకుని రైతు వేదిక లేదా మీ సేవ, సిఎస్సి సెంటర్లో నమోదు చేసుకోగలరని సూచించారు. పల్లెర్లలో 1200 మంది రైతులకు గాను 350 మంది ఆన్లైన్ నమోదు ప్రక్రియ చేసుకున్నారని,పల్లెర్ల క్లస్టర్ లో పల్లెర్ల, రాఘవపురం, లింగరాజుపల్లి సంబంధించిన రైతులతో పాటుగా మిగితా రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో గోపాల్,హైమద్,నర్సమ్మ, నర్సింహ,రైతులు తదితరులు పాల్గొన్నారు.







## ఆత్మకూరు(ఎం)లో నూతన ఎస్-ఎస్ హెూల్ సేల్ మార్ట్ ప్రారంభం

**- ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజున కొరిటికల్ గ్రామ తాజామాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ నూతన ఎస్ఎస్ హెూల్ సేల్ మార్ట్ ని ప్రారంభించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పోతగానీ మల్లేశం గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి,యాస ఇంద్రారెడ్డి,సాయిసేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,కొరటీకల్ గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం: కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12: అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్? ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. విమాన ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం. అందరూ సురక్షితంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్న. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

## సముద్రాల కుమార్ సతీమణి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని పరామర్శించిన గొంగిడి సునీత



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన వ్యాపారవేత్త సముద్రాల కుమార్ సతీమణి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్ళి వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, ఉపాధ్యక్షుడు బింగి రవి, పంతం కృష్ణ, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, ఎండి ఫయాజ్, కటకం బాలరాజ్, బాసని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాకు మంత్రి పదవి కావాలి

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పత్రికలవారితో మాట్లాడుతూ రాష్ట్రంలో గొల్ల కుర్మలకు ఎలాంటి పదవులు లేవు గొల్ల కుర్మల కులం నుండి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే నేనే కాబట్టి నాకు మంత్రి పదవి ఇవ్వాలి అని అన్నారు.



# విద్యతోనే గిరి పుత్రులు గొప్పగా ఎదుగుతారు

**• ప్రభుత్వ ఉపాధ్యాయుడు... డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్.. • క్షేత్రస్థాయి సందర్శనతో విద్యార్థికి విలువలతో కూడిన విద్య అందుతుంది.**

తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 12: మహబూబాబాద్ జిల్లా,గూడూరు మండలం, పాటిమీది గూడెం లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వంకుడోత్ గోపీనాథ్ ఊరిలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులను యువతి, యువకులను ఎండాకాలంలో మైండ్ డైవర్ట్ కాకుండా విద్యపై మక్కువ పెరగాలని ఉద్దేశంతో గూడూరు మండల కేంద్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలను పిల్లలతో క్షేత్రస్థాయిలో సందర్శించడం జరిగింది. పాటిమీది గూడెంలో 80 గిరిజన ఆదివాసి కుటుంబాలు కలవు. ఇది ఏజెన్సీ గ్రామం అందులో చదువుతున్న పిల్లలు ఆకాశమే హద్దుగా ఎదగాలని ఉద్దేశంతో ఆ ఊరిలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్ విద్య మనిషికి ఏ విధంగా మారుస్తుందో పిల్లలకు ప్రత్యక్షంగా చూపించడం తన ప్రవర్తనలో మార్పు చెంది ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యం దిశగా ప్రయాణిస్తాడని వినూత్న కార్యక్రమాలు చేస్తూ ఉంటాడు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ ఊరిలో ఉన్నఒకటవ తరగతి విద్యార్థుల నుండి గ్రామంలో ఉన్న అన్ని తరగతుల విద్యార్థినీ విద్యార్థులను తన సొంత ఖర్చుతో ఆటో కార్ లో పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి పోలీస్ స్టేషన్లో జరుగుతున్నటువంటి కార్యక్రమాలను సవివరంగా పోలీసు వారిచే వివరించడం జరిగింది. విద్యార్థులు ఆసక్తిగా పోలీస్ స్టేషన్కు వచ్చి స్థానిక ఎస్సై గిరిధర్ రెడ్డి మరియు



అందులో ఉన్న సిబ్బంది పిల్లలకు ఒక సమస్య వస్తే పోలీస్ స్టేషన్కు లో విధంగా ఫిర్యాదు చేయాలి కేసును ఏ విధంగా అవుతాయి ..పోలీసులు ఉన్నదే ప్రజల శాంతి భద్రతల కోసమేనని తెలియపరచడం అదేవిధంగా వారు వాడుతున్నటువంటి ఆయుధాల గురించి సవివరంగా వివరించి ఫ్రెండ్లీ పోలీస్ ఏ విధంగా ఉంటుందో కూడా విద్యార్థులతో ఫ్రెండ్లీగా ఉంటూ విద్యార్థులు సత్ప్రవర్తనతో ఉండి తల్లితండ్రులను, గురువులను పెద్దలను గౌరవించాలని కూడా చెడు అలవాట్లకు పోకూడదని పోతే చట్టాలు తన పని తాను చేసుకోబోతాయని పోలీసులు సవివరంగా వివరించి కొంతసేపు పోలీస్ స్టేషన్ మొత్తం కలియ తిరగడం జరిగింది.. అదేవిధంగా మహిళా కానిస్టేబుల్ మహిళల కోసం షీ టీమ్స్ ఎలా పనిచేస్తాయి కూడా వివరించడం జరిగిందిఏ సమస్య వస్తే ఏ ఆఫీసుకు వెళ్లి మనము సంప్రదించవచ్చు మన సమస్యను పరిష్కరించుకోవచ్చు అనే విషయం చిన్నప్పటినుండే అలవర్చుకొని ముందుకు నడవాలని ఉద్దేశంతో గోపీనాథ్ ఇలాంటి కార్యక్రమాలను చేస్తూ ఉంటాడు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల్లో చదువుకోవాలని ఆసక్తి ఉండి డ్రాప్ అవుట్ విద్యార్థులను కూడా



చదివేటట్టు మోటివేషన్ చేయవచ్చని చదువే సర్వరోగ నివారిణి అని పిల్లలు గ్రహించి విద్యపై మక్కువ పెంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వాంకుడోత్ గోపీనాథ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం పున ప్రారంభం అవుతున్న తరుణంలో విద్యార్థులను మానసికంగా పాఠశాలకు రమ్మని సంసిద్ధులు చేయడానికి ఇది ఒక మంచి మార్గమని గిరి పుత్రులు గొప్పగా ఎదగాలంటే విద్య మాత్రమే మనకు ఆ విధంగా ఉంటుందని ఆకాశమే హద్దుగా ఉండి తల్లితండ్రుల కష్టాలను గుర్తించి వారి యొక్క కలను సహకారం చేస్తారని విలువలతో కూడిన విద్య మాత్రమే విద్యార్థులకు నేర్పియాలని గొప్ప వారిని ప్రత్యక్షంగా చూడడం వల్ల విద్యార్థులలో మార్పు ఇవ్వడం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చదివిన వారు స్థానంలో ఉన్నారని ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఏదైనా చేయగలడు అని అన్నారు .. నేను చేసే ఇలాంటి కార్యక్రమాల వలన ఏ ఒక్కరిలోనైనా మార్పు వస్తే ఆ కుటుంబం యొక్క తలరాత మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు..

# కాలేశ్వరంపై పచ్చి అబద్ధాలు మాట్లాడిన మాజీ సీఎం కేసీఆర్

**- విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు.**




తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 12: మహబూబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ లో సిపిఐ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బుధవారం కాలేశ్వరం పై కమిషన్ ముందు హాజరైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పచ్చి అబద్దాలు మాట్లాడాడన్నారు. అప్పుడు ఏమో నేనే ఇంజనీర్ నేనే మేస్త్రి నేనే అన్ని అని చెప్పుకున్న మాజీ ముఖ్యమంత్రి నేడు అరెస్టు అవుతానని భయంతో నాకు ఏమీ సంబంధం లేదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. కాలేశ్వరం పై నాడు కెసిఆర్ కుటుంబం లక్ష కోట్లు దోచుకున్నారన్నారు. నాడు కెసిఆర్, ఈటెల రాజేందర్ హరీష్ రావు లే కాలేశ్వరం కూలడానికి ప్రధాన కారణం అన్నారు, ఒకే విధంగా ఈటెల రాజేందర్, హరీష్ రావు నేడు కేసీఆర్ పచ్చి అబద్దాలు కాలేశ్వరం కమిషన్ ముందు మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణకు కేసిఆర్ ఒరగబెట్టింది ఏమీ అన్నారు. బస్ విద్యార్థులకు బస్సు పాస్ చార్జీల పెంపు వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. మొదటి రోజు 5000 మందితో భారీ బహిరంగ సభ కార్యక్రమం ఉంటుందని ఈ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ప్యానల్ స్పీకర్ పూనందేని సాంబశివరావు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు హాజరవుతారు అన్నారు. రెండో రోజు జరిగే ప్రతినిధుల సభకు రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ హాజరవుతున్నారు. అన్నారు వేలాదిమందిగా పాల్గొని జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బి. అజయ్ సారధి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, కట్టెబోయిన శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, పెరుగు కుమార్, రేసపల్లి నవీన్, కట్లోజు పాండురంగ చారి, చింతకుంట్ల వెంకన్న, వరిపల్లి వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, నెల్లూరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదిగినప్పుడే సమాజం బాగుపడుతుంది

**• వ్యాపారంలో అభివృద్ధి సాధించాలి.. ఆర్థికంగా ఎదగాలి • షాద్ నగర్ లోని పాలమూరు రోడ్డులో ఘనంగా డైమండ్ బావర్చి ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం**

**• డైమండ్ బావర్చి ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి • హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, నాయకులు • హెూటల్ యజమాని శివని ప్రత్యేకంగా అభినంధించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**





తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12: యువత స్వశక్తితో ఎదిగి నప్పుడేసమాజం బాగుపడుతుందని, వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించి ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. ఈరోజు మహబూబ్ నగర్ రోడ్డులో గల సాయిబాబా దేవాలయం కమాన్ వద్ద డైమండ్ బావర్చి ఫ్యామిలీ రెస్టారెంట్ ను యజమాని శివ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి నూతన డైమండ్ బావర్చి ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని యజమాని శివ సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సి నాగర్ కుంట నవీన్ రెడ్డి యువత ప్రభుత్వ ఉద్యోగాల కొరకై ఎదురు చూడకుండా, ఆధారపడకుండా తమకున్న ప్రత్యేక నైపుణ్యాలతో కుటుంబ అభివృద్ధి సమాజాభివృద్ధి ప్రాంత అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షించాలని అందుకు తగ్గట్టుగా అడుగులు వేసి వ్యాపార రంగంలో స్థిరంగా ఎదిగి ఆర్థిక అభివృద్ధి పై తమ పట్టు సాధించాలని, నూతనంగా డైమండ్ బావర్చి ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించిన యజమాని శివకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్స్ వెంకట్రాంరెడ్డి, జూపల్లి కౌసల్య శంకర్, పిల్లి శారదా శేఖర్, శ్రీశైలం గౌడ్, నాయకులు, మంగులాల్, నాగిళ్ళ వెంకటేష్, దినేష్ సాగర్, సుధీర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన మృతులకు ఆత్మకు శాంతి కలగాలి

**• అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన అత్యంత బాధాకరం**

**• షాద్ నగర్ జనసేన పార్టీ నాయకులు ఎండి అష్రఫ్**



తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12: అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని, దేశంలోనే ఇదొక దురదృష్టకరమైన సంఘటనని, మృతుల కుటుంబాలకు ఆ భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని, మృతి చెందిన వారి ఆత్మ కు శాంతి కలగాలని, ఏకంగా విమాన ప్రమాదంలో 230 మంది ప్రయాణికులతో పాటు, ఇద్దరు పైలెట్లు పదిమంది విమాన సిబ్బంది, విమానం ఒక మెడికల్ కాలేజీ పై కూలడంతో ఎంతోమంది విద్యార్థులు క్షేత్రగాత్రులు అయ్యారని మరికొంతమంది విద్యార్థులు మరణించారని, ఇలా ఇంతమంది ఒకే ప్రమాద దుర్ఘటనలో మరణించడం మనదేశంలో ఇదే ప్రథమమని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడే భారతీయులంతా ఒక్కటై బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, క్షతగాత్రులకు సరైన వైద్యం అందే విధంగా ప్రభుత్వం సహాయం చేయాలని, ఇందుకు కారణమైన అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకొని మరొకసారి ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చూడాలని, ఎన్నో ఆశలతో విమానంలో బయలుదేరిన వారు తమకు తెలియకుండానే మృతి చెందిన వారి ఆత్మ కు శాంతి కలగాలని కోరుకుంటున్నాను.

# బ్రిలియంట్ స్కూల్ ఆత్మకూరు(ఎం) విద్యార్థులకు అక్షరాభ్యాసం

**• నూతన విద్యార్థులకు స్వాగత వేడుకలు**

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ లో నూతన విద్యా సంవత్సరం 2025-26 ప్రారంభం సందర్భంగా స్కూల్ యాజమాన్యం నూతనంగా స్కూల్ లో చేరే చిన్నారులకు యాదగిరిగుట్ట వేదపండితులు సతీశ్ రాజుచే అక్షరాభ్యాసం నిర్వహించటం జరిగింది మరియు ముస్లిం మతగురువు మక్సూద్ అలీచే ముస్లీం విద్యార్థులకు దువా ఇప్పంచటం జరిగింది. అనంతరం అందరు విద్యార్థులకు ఆశీర్వచనం ఇప్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మా పాఠశాల ముందంజలో వుందని విధ్యార్థులకు విద్యతో పాటు క్రీడలు క్రమశిక్షణపై దృష్టి కేంద్రీకస్తున్నామని తెలిపారు. విద్యార్థులు స్వాగత వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజు,ప్రిన్సిపల్ పావని కోటేశ్వరి, ఉపాద్యాయులు యాదగిరి, సూర్య, రజిత, వైష్ణవి, లావణ్య, విజయ, నాగరాణి, మెహరాజ్, నాగలక్ష్మి, అశ్విని, గౌతమి, భవాని, మౌనిక, అలివేణి, వెంకటేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రసన్న రత్నాకర్ ఫౌండేషన్ చేయూత



తొలి అక్షరం/రామన్నపేట జూన్ 12: గత 8 సంవత్సరాల క్రితం స్థాపించబడిన స్వర్గీయ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ప్రసన్న రత్నాకర్ ఫౌండేషన్ ద్వారా మండలం లోని ఎంతో మంది బీద విద్యార్థులకు ఆనారోగ్యానికి గురైన కార్యకర్తలకు ప్రసన్న రత్నాకర్ ఫౌండేషన్ చైర్మన్ వేమవరం సుధీర్ బాబు వివిధ రకాలుగా సేవ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. అ కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన గొర్ల నాగరాజు నకిరేకంటి గోపాల్ ఆనారోగ్యానికి గురి కావడంతో వారి కుటుంబాలను ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి 8,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మిర్యాల మల్లేష్ మాట్లాడుతు స్వర్గీయ ప్రసన్న రత్నాకర్ ఆశయాలను కొనసాగిస్తామని ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తు లో ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు ఇంకా కూడ చేస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బొడ్డు అల్లయ్య, గాదె రాము, బాసాని రాజు, చిత్రకంటి శివశంకర్, చిత్రకంటి బద్రీనాథ్, బాణాల ప్రమోద్, బాసాని సతీష్, మనిమద్దె మధు, బొడ్డు నవీన్, గొర్ల సాయి, గొర్ల నర్సింగ్ రావు, సనికొమ్ము ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని నియంత్రించాలి పిడిఎస్యూ-పివైఎల్
- ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బేజాడి కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వానంగా ఉన్నది. బడిబాట కార్యక్రమం మొక్కుబడిగా కొనసాగించడం కాదు, తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. విద్యార్థులు లేరనే సాకుతో మూసివేతకు గురవుతున్న పాఠశాలలకు లోతైన పరిశీలన చేసి మూసివేత గురికాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరోపక్క ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా వెలిశాయనీ తమ ఇష్టానుసారం ఫీజులు దండుకుంటూ అంగు ఆర్భాటాలు చూపించే విధంగా పాంప్లెట్లు పట్టుకొని గ్రామాలపై దండయాత్ర వలె అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగిస్తున్నారనీ కానీ ఉన్నత అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఉన్నత అధికారులు ఫీజుల దోపిడిని నియంత్రించి కార్పొరేటు, ప్రైవేటు అనుమతులులేని పాఠశాలలపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ రకాలుగా టై, బెల్టు, బుక్స్ పేరుతో వసూలు చేస్తున్న జీరో దందాను నిలవరించాలని పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లల తల్లిదండ్రులను అధిక భారం నుండి బయటపడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు వెంకటేష్, నరేష్ ,వినయ్, అక్షిత్ ,రాజు, సురేష్, రంజిత్ ,సుమంత్, వేణు, రవి ,తదితరులు పాల్గొన్నారు.

# విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం: కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్



తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12: అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని 20 మంది మెడికో లు మృత్యువాత పడడం చాల దురదృష్టకరమైన ఘటన అని ఆయన అన్నారు. చనిపోయిన విమాన ప్రయాణికులతోపాటు మృతి చెందిన మెడికో లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థులకు ఘన సన్మానం



తొలిఅక్షరం/నర్సింహులపేట, జూన్12: నర్సింహులపేట జిల్లా పరిషత్ పాఠశాలలో 96- 97 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇటీవల కాలంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. చదువుకున్న పాఠశాలకు ఏదైనా సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు చల్లని మంచి నీరు త్రాగడానికి రూ.24 వేల విలువచేసే రెండు కూల్ కంటైనర్ లను అందజేశారు. ఈ సందర్భంగా అందజేసిన పూర్వ విద్యార్థులను జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,మండల విద్యాధికారి రామ్మోహన్ రావు మరియు ఉపాధ్యాయులు కలిసి వారిని శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి,ఎల్లారెడ్డి పూర్వ విద్యార్థులు మంద వీరన్న,ఎర్ర నరసయ్య,మంచాల వేణు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



తొలి అక్షరం/నర్సింహులపేట, 12: నర్సింహులపేట మండలం వస్రాం తండ గ్రామ పంచాయతీ పరిధిలో బక్క చంద్రు తండ, అమర్ సింగ్ తండ,వస్రాం తండలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం ఇందిరమ్మ కమిటీ సభ్యులు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన మాజీ ఎంపిటిసి సీతారాం నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని వాగ్దానం చేసి, మాట తప్పిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అలాకాకుండా ఇచ్చిన హామీ మేరకు నీడలేని పేదలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం ఇస్తుందని చెప్పారు. అలాగే రానున్న రోజుల్లో దశలవారీగా ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రమేష్ నాయక్ పంచాయతీ కార్యదర్శి రవికుమార్, కారోబార్ సురేష్, కేష్య ,మధు,బానోతు బద్రు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

- ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి
- సిపిఐ పట్టణ కార్యదర్శి... పెరుగు కుమార్.
- భూ పోరాట కేసులో భాగంగా కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు...




తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 12: భూపోరాటాల కేసులో భాగంగా గురువారం మహబూబాబాద్ జిల్లా కోర్టుకు వామపక్ష పార్టీల నేతలు పెరుగు కుమార్, దేశ పల్లి నవీన్, సామ పాపయ్య, పోచారం కృష్ణ హాజరైనారు, ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ నాడు భూ పోరాటాల కేసులో భాగంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టింది అన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని పదేళ్ల కాలంలో ప్రజలను మోసం చేసింది టిఆర్ఎస్ పార్టీ అన్నారు. అర్హులైన వారికి ఎవరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదన్నారు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టించి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని పేరు కుమార్ తెలిపారు. కోర్టుల చుట్టూ అక్రమ కేసుల్లో తిరుగుతున్నామని పెట్టిన అక్రమ కేసులు అన్ని వామపక్ష నేతలపై ఎత్తివేయాలని నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

# విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం: కాంగ్రెస్ మైనారిటీ నాయకులు కబీర్ అహ్మద్



తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12: అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని కాంగ్రెస్ మైనారిటీ నాయకులు కబీర్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని 20 మంది మెడికో లు మృత్యువాత పడడం చాల దురదృష్టకరమైన ఘటన అని ఆయన అన్నారు. చనిపోయిన విమాన ప్రయాణికులతోపాటు మృతి చెందిన మెడికో లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అమలు

- సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 12: గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ ) కె. వీరబ్రహ్మాచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం,లతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఇందిరమ్మ ఇండ్లు మంజూరుపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్, మండల పంచాయతీ విస్తరణ అధికారులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పథకం ద్వారా పేద ప్రజలకు స్వంత ఇంటి నిర్మాణాలు చెప్పడం జరిగిందనీ, జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా బయ్యారం మండలం నామాలపాడు గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక కార్యచరణ ప్రకారం నిర్మాణాలు జరుగుతున్నాయని, జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులు వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేసి ఇందిరమ్మ కమిటీ ద్వారా గుర్తించి ఆమోదం తెలిపి పనుల ప్రతిపాదనల ప్రకారం నిధులు మంజూరు చేయాలని సూచించారు,పథకం అమలులో మధ్యవర్తులు,దళారుల మాటలు నమ్మవద్దన్నారు, పూర్తిగా పారదర్శకంగా ప్రభుత్వం సూచించిన ప్రకారం కమిటీల ద్వారా లబ్దిదారుల ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వ సూచనలు ప్రకారం క్షేత్రస్థాయిలో స్థానిక వనరుల సేకరణ కోసం మైనింగ్, భూగర్భజల శాఖలు సమన్వయంతో కలిసి సర్వే నిర్వహించడం జరిగిందని,తదనంతరం ప్రభుత్వ సూచనల ప్రకారం తక్షణం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,ఈ సమావేశంలో డీఆర్డీఓ ప్రాజెక్టు డైరక్టర్ మధుసూదన రాజు, హౌజింగ్ పిడి రాజయ్య, సూపర్డెంట్ దామోదర్ రెడ్డి, జిల్లాలోనీ అందరూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, శాంతికుమార్, నరేష్ రెడ్డి, ఉదయ్, మండల పంచాయతీ విస్తరణ అధికారులు, ఏఈలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

# పాఠశాలు పున: ప్రారంభంతో పండుగ వాతావరణం




తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 12: గురువారం జిల్లాలో పండగ వాతావరణంలో పాఠశాలలు, వసతి గృహాలు పునః ప్రారంభం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు తొర్రూరు, కురవి, డోర్నకల్, మండల ప్రజా పరిషత్ పాఠశాలలు బ్రాహ్మణపల్లి,




మహబూబాబాద్ పట్టణం, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి, జిల్లా బిసి, ఎస్సి సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, కురవి, మరిపెడ, నరసింహులపేట, డోర్నకల్ మండలం ప్రత్యేక అధికారి నరసింహమూర్తి, లలో విద్యార్థులందరికీ టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, యూనిఫామ్స్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం కూడా ఎస్ ఎస్ సి ఫలితాలలో గత ఒరవడిని కొనసాగిస్తూ, 6 నుండి 9 తరగతుల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యలను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి జారిపడి వ్యక్తి మృతి

తొలి అక్షరం/రామన్నపేట జూన్ 12: రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన నోముల వంశీ వయసు 24 సంవత్సరాలు కల్లుగీత కార్మికుడు రోజు మాదిరిగానే 10/ 6 /2025 రోజున తాటి చెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాలు కాగారామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లో కొత్తపేట ఓమిని హాస్పిటల్ కు తరలించగా 12-6-2025 రోజున ఉదయం 11.16 గంటలకు మరణించినట్లు డ్యూటీ డాక్టర్ తెలిపినారు తండ్రి నోముల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రామన్నపేట ఎస్సై పి. మల్లయ్య పత్రిక ప్రకటనలో తెలపడం జరిగింది

# మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ యువనాయకులు మురళీకృష్ణ యాదవ్





తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12: రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం టేకులపల్లి గ్రామం మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి కుటుంబాన్ని బీఆర్ఎస్ యువనాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ కలుసుకొని పరామర్శించారు. మోహన్ రెడ్డి కూతురు ప్రగతి రెడ్డి, మరికొందరు ఇటీవల అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది, ఈ సందర్భంగా అమెరికా వెళ్ళి తిరిగి వచ్చిన మోహన్ రెడ్డి గారికి బీఆర్ఎస్ యువనాయకులు మురళీకృష్ణ యాదవ్ వారి స్వగ్రామానికి చేరుకుని సానుభూతి తెలియజేశారు. చాలా బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, ఈ క్లిష్ట సమయంలో మనో ధైర్యంతో ఉండాలని అన్నారు. వారి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీ సర్పంచులు రాజరమేశ్వర్ రెడ్డి, నరసింహా రెడ్డి, నాయకులు లక్ష్మణ్ నాయక్, రెడ్డి నర్సింలు, ఖలీల్, ఆంజనేయులు, నర్సింలు, వేణు తదితరులు, గ్రామస్థులు ఉన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

- భూ భారతితో సమస్యలు పరిష్కారం
-284 దరఖాస్తులు స్వీకరణ: తాసిల్దార్ రమేష్



తొలి అక్షరం/నర్సింహులపేట, జూన్ 12: భూ భారతి తోనే సమస్యలు పరిష్కారం అవుతాయని స్థానిక తహశీల్దార్ రమేష్ బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి భూ భారతి రెవెన్యూ సదస్సు చివరి రోజునా రైతుల సమస్యలను దరఖాస్తుల రూపంలో స్వీకరించారు. భూ సమస్యలకు సంబంధించి సుమారు 284 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. ఇబ్బందులు పడుతున్న వారి కోసమే ఈ సదస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుంటా ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ సిబ్బంది రైతులుతదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 12:** గురువారం బాల కార్మిక వ్యవస్థను నిర్మించాలని మహబూబాబాద్ జిల్లాలో న్యాయ సేవ వారి ఆధ్వర్యంలో ర్యాలీ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ రఫీ జెండా ఊపి ర్యాలీ నీ నిర్వహించడం జరిగింది. మహబూబాబాద్ బృందం, సి డబ్ల్యు సి చైర్ పర్సన్, డి సి పి ఓ టీం , సఖి టీం, షేర్ ఎన్జీవో బృందం, చైల్డ్‌లైన్, ఐసిడిఎస్, మరియు హబ్ బృందంతో సహా వివిధ లైన్ విభాగాల సహకారంతో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పచ్చ జెండా ఊపి ర్యాలీని నిర్వహించడం జరిగింది. మహబూబాబాద్ కోర్టు నుండి నెహ్రూ సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా, బాల కార్మిక సమస్యను హైలైట్ చేసే పోస్టర్లు మరియు నినాదాలను ప్రజలకు అవగాహన కల్పించడానికి విడుదల చేశారు. సి డబ్ల్యు సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, బి.ఆర్.బి, కోఆర్డినేట్ రాజ్యలక్ష్మి, సఖీ శ్రావణి , సరస్వతీ, మరియు వల్ల సిబ్బంది పాల్గొన్నారు.

## విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం

**- ఎలికట్ట కంటెస్టెడ్ ఎంపీటీసీ జి అభినవ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12:** అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని ఎలికట్ట కంటెస్టెడ్ ఎంపీటీసీ జి అభినవ్ ఆవేదన వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని 20 మంది మెడికో లు మృత్యువాత పడడం చాల దురదృష్టకరమైన ఘటన అని ఆయన అన్నారు. చనిపోయిన విమాన ప్రయాణికులతోపాటు మృతి చెందిన మెడికో లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

## విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం

**- మెడికల్ విద్యార్థులు చనిపోవడం చాలా బాధాకరం**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12:** అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని సామాజిక కార్యకర్త నీల రవీందర్ ఒక తర్వాత తెలియజేశారు. అహ్మదాబాద్‌లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని 20 మంది మెడికో లు మృత్యువాత పడడం చాల దురదృష్టకరమైన ఘటన అని , ఇటువంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా ప్రభు త్వం తగిన చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటన లోతెలియజేశారు.



# కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో...

**● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించే స్థాయి నీకు లేదు ● జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి,మాజీ ఎంపీటీసీ సతీష్**

**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 12:** కాళేశ్వరం కమీషన్ ఎదుట విచారణకు కేసీఆర్ హాజరైన సందర్భంగా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మాట్లాడిన మాటలు దారుణం అని, అహంకారంతో పరుష పదజాలం వాడిన కేటీఆర్ వెంటనే రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి,దాట్ల మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్.డిమాండ్ చేశారు.అనంతరం తొలి అక్షరంతో గురువారం ఆయన మాట్లాడుతూ జడ్పీటీసీ స్థాయి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి వరకు జనాల్లో ఉంటూ, జనం కొరకు నిలిచి పట్టుదలతో ఎదిగిన నాయకుడు రేవంత్ రెడ్డి అని, కానీ కేటీఆర్ మాత్రం చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్టి కే.కే మహేందర్ రెడ్డి బలంగా నిర్మించుకున్న సిరిసిల్ల నియోజకవర్గాన్ని అప్పటికప్పుడు అమెరికా నుండి ఊడిపడి ఎమ్మెల్యేగా గెలిచారని, అమరవీరుల ఆత్మ బలిదానాలు,ఉద్యమకారుల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రానికి పది యేండ్లు తండ్రి చాటు బిడ్డగా మంత్రి అయ్యాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన నాటి నుండి క్షణం తీరిక లేకుండా ప్రజాపాలనలో నిమగ్నం అయిన నాయకుడైతే, అధికారం,హోదాను అడ్డుపెట్టుకొని సిని తారలతో పది యేండ్లు జల్సాల్లో మునిగిపోయిన నాయకుడు కేటీఆర్ అని సతీష్ విమర్శించారు. అలాంటి అహంకారి, బ్రోకరు కేటీఆర్ రేవంత్ రెడ్డిని విమర్శించేంత స్థాయి లేదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం భారీగా పెంచి, నాసిరకంగా నిర్మించి కమిషన్లు దండుకున్నారని అందుకే పిల్లర్లు కుంగి బీటలు వచ్చాయని ప్రజాసంఘాలు, సామాజికవేత్తలు, పర్యావరణ నిపుణులు నుండి ఫిర్యాదులు వస్తే నిజానిజాలు వెలుగులోకి తెచ్చేందుకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పీసీ. ఘోష్ అధ్యక్షతన కాళేశ్వరం కమిషన్ ను కేంద్రం నియమిస్తే, అట్టి కమిషన్ ముందు కేసీఆర్ ను 115వ సాక్షిగా మాత్రమే విచారణకు పిలిచారని, అంతకుముందు 114మంది సాక్షులు విచారణకువస్తే లేని ఉలిక్కిపాటు కేసీఆర్ ను విచారణకు పిలువగానే ఎందుకు దొంగలు దొంగలు భుజాలు తడుముకున్నట్లు భయపడుతున్నారని సతీష్ ప్రశ్నించారు?. మీకు చేతనైతే కాళేశ్వరం కమిషన్ సభ్యుల ప్రశ్నలకు నిజాలు చెప్పి మీ శీలంను నిరూపించుకోవాలని సతీష్ సూచించారు. పదహారు నెలలుగా అధికారంలో లేకుండా పోయేసరికి మతి భ్రమించి ఇష్టం వచ్చినట్లు జన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నోటికి వచ్చినట్లు అహంకారమాటలు మాట్లాడితే మాత్రం ఖబర్దర్ కాంగ్రెస్ పార్టీ సైన్యం చూస్తూ ఊరుకోదని, తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.



## నాయిబ్రాహ్మణుల ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**● క్షౌర వృత్తి దారుల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12:** తెలంగాణ నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి అని క్షౌర వృత్తి దారుల యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అత్మకూరు(ఎం) మండలంలో సుభాష్ చంద్ర బోస్ విగ్రహం వద్ద నాయి బ్రాహ్మణులు అంత కలిసి జూన్ 17న చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఆ తదుపరి వారు మాట్లాడుతూ జీవో నెంబర్ రెండు ప్రకారం నాయి బ్రాహ్మణులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ద్వారా సుమారు 40 వేల పైన క్షౌర వృత్తి దారుల సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్తు పథకం ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఈ పథకానికి సంవత్సర కాలం నుండి ప్రభుత్వం సకాలంలో పెండింగ్ బిల్లులు సబ్సిడీ విద్యుత్ శాఖకు చెల్లించకపోవడం వలన అట్టి పెండింగ్ బిల్లులు పెరిగిపోవడంతో విద్యుత్ అధికారులు వృత్తిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బిల్లు కట్టాలని లేనియెడల కనెక్షన్ తొలగిస్తామని బెదిరిస్తున్నారు. కావున వెంటనే సంవత్సర కాలం నుండి పెండింగ్లో ఉన్న విద్యుత్ బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అదే విధంగా కరెంటు వాల్ల నుంచి వేధింపులు ఆపాలని మోడ్రన్ సెలూన్లు ఏర్పాటు చేయాలని వృత్తిదారులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి నాయి బ్రాహ్మణునికి వృద్ధాప్య పెన్షన్ సౌకర్యం కల్పించాలని రాజీవ్ యువ పథకాలను నాయి బ్రాహ్మణ నిరుద్యోగ యువతీ యువకులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు రాచమల్ల సత్తయ్య,రాచమల్ల కృష్ణ,బండి నరేష్,ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు రాచమల్ల బలరాం ,రాచమల్ల జగన్, రాచమల్ల నర్సింహ,రాచమల్ల రవి, ఎపురి బుగ్గ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ తరుపున మృతురాలి కుంటుంబానికి ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో గురువారం ఉదయం ముత్తినేని ఎల్లమ్మ, అనారోగ్య కారణంగ మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5,000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య,మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశురాములు,మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, సుంకరి అంజయ్య, కొత్తపల్లి నరసయ్య, మాజీ వార్డ్ మెంబర్ వడ్డబోయిన సుధాకర్, ఆత్మకూరు మండలం టీఆర్ఎస్వీ సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ఆకుల వెంకయ్య,సుబ్బురు కనకయ్య, లక్కర్స్ శంకరయ్య, లక్కర్స్ సత్యనారాయణ, సుంకర రామచంద్రు, కొత్తపెల్లి కృష్ణమూర్తి, సుబ్బురు శ్రీను, కొత్తపెల్లి అశోక్, అల్లం చెట్టి రామచంద్ర , గజ్జెల్లి జానీ, గజ్జెల్లి కుమార్, నిరూట్ల నరేష్,కొత్తపెల్లి చంద్రయ్య, కొత్తపెల్లి యాదగిరి, జంపాల మచ్చగిరి, సుంకరి స్వామి, పాల్గొన్నారు.

## సరస్వతి విద్యాలయంలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం


**- సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా!**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా సరస్వతీ విద్యాలయం పాఠశాలలో వేదపండితులు బ్రహ్మశ్రీ మూటకొండూర్ కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండ్ తొర్ర విష్ణు మరియు ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్యలు మాట్లాడుతూ విద్య యొక్క గొప్పతనాన్ని క్రమశిక్షణ మరియు సంస్కారంతో కూడిన చదువును నేర్చుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని చిన్నారులను ఆశీర్వదించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, చిన్నారులకు పండ్లు ,పలకలు అందచేశారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కొమిరిషెట్టి ఐలయ్య, ఉపాధ్యాయులు చెరుకు విష్ణు , యాసిన్, సుధాకర్, లలిత, మహేశ్వరి,సంతోష ,సంధ్య, మాధవి,కృష్ణవేణి,గంగా,లక్ష్మి , ఉపేంద్ర మరియు విశ్రాంత ఉపాధ్యాయులు పరకాల నర్సయ్య గౌడ్ ,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బహుజన మేధావి డాక్టర్ వివేక్ జన్మదిన వేడుకలు

**● వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న డాక్టర్ వివేక్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 12:** డాక్టర్ వివేక్ జన్మదిన వేడుకలు సందర్భంగా కురవి మండల కేంద్రంలో జర్నలిస్ట్, డాక్టర్ వివేక్ టీమ్ డీఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.డాక్టర్ వివేక్ మాట్లాడుతూ తక్కువ సమయంలో మహబూబాబాద్ జిల్లా ప్రజలందరి ఆశీస్సులతో గురువారం పుట్టినరోజు జరుపు కోవడం ఆనందంగా ఉందని తెలిపారు.మహబూబాబాద్ జిల్లా అంటే పోరాటాలే కాదు ప్రతి ఒక్కరిని ప్రేమించే గుణం ఉందని అన్నారు.నన్ను ఇంతలా ఆదరిస్తున్న మహబూబాబాద్ జిల్లా ప్రజలందరికీ రుణపడి ఉంటానని తెలియజేశారు.

## విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం

**● మెడికల్ విద్యార్థులు చనిపోవడం చాలా బాధాకరం**

**● కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మహేందర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12:** అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని 20 మంది మెడికో లు మృత్యువాత పడడం చాల దురదృష్టకరమైన ఘటన అని ఆయన అన్నారు. చనిపోయిన విమాన ప్రయాణికులతోపాటు మృతి చెందిన మెడికో లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

## విమాన ప్రమాద ఘటన దురదృష్టకరం

**● విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించింది ● కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కే కే కృష్ణ**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 12:** అహ్మదాబాద్ లో కూలిన విమానం సంఘటన అత్యంత దిగ్భ్రాంతికరమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కే కే కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో 242 మందితో కూడిన ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (విమానం ఏ1171) 232 మంది ప్రయాణికులతో బయలుదేరిందని, 5 నిముషాల లో వీరి విమానం కూలిపోడం దురదృష్టకమైన సంఘటనని వీరిలో 10 మంది సిబ్బంది ఉన్నారని మొత్తం 242 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. విమానంలో సాంకేతిక లోపాలతో ఈ ప్రమాద ఘటన జరిగి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విమానం మెడికల్ కళాశాలపై దూసుకు వెళ్లడం మరింత బాధను కలిగించిందని 20 మంది మెడికో లు మృత్యువాత పడడం చాల దురదృష్టకరమైన ఘటన అని ఆయన అన్నారు. చనిపోయిన విమాన ప్రయాణికులతోపాటు మృతి చెందిన మెడికో లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదం జాతికి తీరని లోటు

- అహ్మదాబాద్ సమీపంలో ఘోర విమాన ప్రమాదం: 242 మంది దుర్మరణం
- ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్‌కు గతంలో సాంకేతిక సమస్యలు?
- అగ్నికి ఆహుతైన ప్రయాణికులు, గుర్తించడంలో సవాళ్లు
- పౌర విమానయాన భద్రతపై తీవ్ర ప్రశ్నలు
- సంఘటనపై సమగ్ర విచారణకు డిమాండ్
- ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూన్12:** అహ్మదాబాద్ సమీపంలో జరిగిన ఘోర ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదంలో 242 మంది అమూల్య ప్రాణాలు కోల్పోవడం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ హృదయ విదారక సంఘటనలో కుటుంబాలు, విద్యార్థులు, వృత్తిపరులు, సిబ్బంది తమ జీవితాలను అకస్మాత్తుగా కోల్పోవడం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తునట్లు ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

**గత సమస్యలు, వర్ధమాన సందేహాలు:**

ఈ విమానం గతంలో పలు సాంకేతిక సమస్యలను ఎదుర్కొన్నట్లు సమాచారం, ఇందులో శార్జాలో అత్యవసర ల్యాండింగ్ చేసిన సందర్భం కూడా ఉంది. ఈ పరిణామాలు విమాన నిర్వహణ ప్రమాణాలపై తీవ్ర సందేహాలను లేవనెత్తుతున్నాయి. గతంలో ఎదుర్కొన్న సమస్యలు ఈ ప్రమాదానికి ఎలా దోహదపడ్డాయి అనే దానిపై పూర్తి స్థాయి విచారణ జరగాలనీ పీవీ రావు డిమాండ్ చేశారు.

**గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహాలు, అగ్నికి ఆహుతైన ఆశలు:**

విమానానికి వచ్చిన మంటల్లో ప్రయాణికులందరూ గుర్తుపట్టలేని స్థితిలో కాలిపోవడం బాధాకరమైన విషయం. విమానంలో ఉన్నవన్నీ పూర్తిగా అగ్నికి ఆహుతమవడంతో మృతదేహాల గుర్తింపు, అలాగే రక్షణ చర్యలు తీవ్రంగా సమస్యాత్మకంగా మారాయి. ఈ దుర్ఘటన బాధితుల కుటుంబాలకు తీరని వేదనను మిగిల్చింది.

**భద్రతా నిబంధనలపై ప్రశ్నార్థకం:**

ఈ విషాదకర సంఘటన మన జీవితం ఎంత సున్నితమైనదో గుర్తు చేస్తుంది. అదే సమయంలో, పౌర విమానయాన రంగంలో కఠినమైన, పారదర్శకమైన భద్రతా నిబంధనలు మరియు బాధ్యతాయుత వ్యవస్థ ఎంత అవసరమో హితబోధ చేస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే, ప్రస్తుత భద్రతా ప్రోటోకాల్‌లను సమీక్షించి, పటిష్టం చేయాల్సిన అవసరం ఉంది.

**న్యాయం కోసం పూర్తి విచారణ ఆవశ్యకత:**



ఈ ప్రమాదానికి న్యాయం జరగాలంటే పూర్తిస్థాయిలో విచారణ జరగాలి. కేవలం తప్పు ఏమి జరిగింది అనే కాదు, అలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడడం కూడా అంతే ముఖ్యం. విమానయాన భద్రతా సంస్థలు, ప్రభుత్వం కలిసి ఈ సంఘటనకు సంబంధించిన అన్ని కోణాలను నిష్పక్షపాతంగా పరిశోధించాలి. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మృతి చెందినవారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబాలకు ఈ దుర్భర సమయంలో ధైర్యం,న్యాయం లభించాలని ఆకాంక్షిస్తున్నాము. ప్రభుత్వం సంబంధిత అధికారులు బాధితుల కుటుంబాలకు పూర్తి మద్దతు సహాయాన్ని అందించాలని ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

# గుండె బద్దలైన అహ్మదాబాద్ విమాన ప్రమాదం

-విమాన ప్రమాదం హృదయాన్ని కలచివేసింది

-20 మంది మెడికోల మృతిపై కన్నీటి పర్యంతం

- ఎన్ బీబీజే ఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్12:** అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం హృదయాన్ని కలచివేసిందని నేషనల్ బేడ(బుడగ)జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని, బాధను వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు,ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపిన దారుణం అని ఆయన ఆవేదన చెందారు.ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (విమానం A1171)లో ఉన్న 242 మందిలో 232 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది సహా బయలుదేరిన ఐదు నిమిషాల్లోనే మృత్యువాత పడటం అత్యంత దురదృష్టకరమని ఆయన అన్నారు. సాంకేతిక లోపాలు ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని సైదులు అనుమానం వ్యక్తం చేస్తూ.. ఈ ప్రమాదంలో మెడికల్ కళాశాలపై విమానం కూలి, 20 మంది మెడికల్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం అనేది ఊహించలేని విషాదం అని అన్నారు. భవిష్యత్తు ఆశాకిరణాలు,దేశానికి సేవ చేయాల్సిన యువ వైద్యులు ఇలా అర్థాంతరంగా మృతి చెందడం హృదయాన్ని బద్దలు చేస్తుందని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఇలాంటి భయంకరమైన సంఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం తక్షణమే పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి మనోధైర్యం కలగాలని ప్రార్థించారు.



# సీడ్స్, ఫేర్టిలైజర్ షాపులపై విజిలెన్స్ తనిఖీలు

**తొలి అక్షరం/బయ్యారం,జూన్ 12:** మండలంలో కొత్తపేట-గంధంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గురువారం సీడ్స్, ఫేర్టిలైజర్ షాపులను విజిలెన్స్ బృందం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్,లైసెన్స్ ఇన్‌వాయిస్‌లు ప్రిన్సిపల్స్ సర్టిఫికెట్లు,గోడౌన్లు, విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు తదితర రికార్డులను,గోడౌన్ లలో స్టాక్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. మండలంలో పలు షాపులలో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాంజీ,విజిలెన్స్ బృందం సీఐ ఎండీ హస్నన్,సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన తాసిల్దార్ నంగునూరి రమేష్

**తొలి అక్షరం/ఖానాపూరం జూన్ 12:** కలెక్టరేట్ వరంగల్ సూపరిడెంట్ గా పనిచేస్తూ నంగునూరి రమేష్ బదిలీ పై గురువారం రోజు ఉదయం ఖానాపూర్ తాహశీల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టారు. బుధరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధరావుపేట మరియు పోచారం గ్రామాలకు సంబంధించిన రైతు భూ సమస్య పై రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి బదిలీ...

**తొలి అక్షరం/కరీంనగర్ జిల్లా జూన్ 12:** కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి బదిలీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలో భాగంగా ఆమెను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ గా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బదిలీ చేశారు. చాహత్ బాజ్పేయి 2019 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. గత సంవత్సరం ఆగస్టు నెల నుంచి ఆమె కరీంనగర్ కమిషనర్ గా విధులు నిర్వహించి ఇప్పుడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ గా బదిలీ అయ్యారు.

# రాజేంద్ర పాల్ గౌతమ్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న నగరిగారి ప్రీతమ్,పత్తి కుమార్

- ఏఐసీసీ కాంగ్రెస్ దళిత విభాగం పీఠంపై రాజేంద్ర పాల్ గౌతమ్
- ఢిల్లీలో తెలంగాణ నాయకుల సందడి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూన్12:** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులుగా రాజేంద్ర పాల్ గౌతమ్ గురువారం ఢిల్లీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నగరిగారి ప్రీతమ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం నూతన చైర్మన్‌ను సన్మానించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అచ్యుత్ రమేష్ బాబు,ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ జల్పల్లి నరేందర్,హైదరాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధేష్ కుమార్,రాష్ట్ర కన్వీనర్ అర్షమ్ అశోక్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.



# ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేయాలి

- జిల్లా రవాణా శాఖ అధికారి.టి. వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేసిన పి.వై.ఎల్.జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీరెల్లి దానయ్య, పి.హరీష్

**తొలి అక్షరం/జోగులాంబ గద్వాల జూన్ 12:** జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు స్కూల్ బస్సులకు ఫిట్నెస్,సర్టిఫికెట్,జారీ చేయొద్దని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం మే,నెల,లోగా స్కూల్ బస్సులకు ఫిట్ నెస్ చేయించాల్సి ఉండగా,స్కూల్స్ యాజమాన్యం గడువు దాటినప్పటికి పూర్తి స్థాయిలో బస్సులకు సామర్థ్య ఫిట్నెస్ పరీక్షలు చేయించని పరిస్థితి నేడు జిల్లాలో కనిపిస్తుందని అన్నారు. కావున ఫిట్నెస్ లేని బస్సు లకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జారిచేయవద్దని కోరుతూ ప్రగతిశీల,విద్యార్థి,యువజన సంఘం ఆధ్వర్యంలో,జిల్లా రవాణా శాఖ అధికారి,కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. స్కూల్ బస్ లలో ఫైర్ సేఫ్టీ,ఫస్ట్ ఎయిడ్ కిట్స్,మిడిల్ రాడ్స్,విండోస్ దగ్గర సైడులకు జాలి లేకుండానే పాత బస్,లకు కొత్త రంగులు అద్ది ఫిట్నెస్ తేవడం కోసం విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థి,తల్లి తండ్రులను అధికారులను,మభ్య పెడుతున్నారని వారి,పైఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఫిట్ నెస్ లేని బస్సుల్లో సీట్ల పరిమితి మించి రోజూ వందల మంది విద్యార్థులను తరలిస్తు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు అని వాపోయారు. చాలీ చాలని జీతాలు ఇస్తూ లైసెన్సులు లేని డ్రైవర్లను నియమించి విద్యార్థులను ఎక్కించడానికి దింపడానికి క్లీనర్లను నియమించకుండా ప్రైవేట్ స్కూల్,ల బస్సులతో ఎంతోమంది విద్యార్థుల ప్రాణాలు పోయాయని ప్రైవేట్ స్కూల్ బస్సుల యాజమాన్యంపై వారి ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో కొన్ని బడా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఫిట్నెస్,లేని స్కూల్ బస్సులు నడుపుతూ విద్యార్థి తల్లి దండ్రుల దగ్గర నుండి కిలోమీటర్ల పేరుతో 30,వేల నుండి 50,వేల రూపాయల వరకు ఫీజులు వసూళ్లకు పాల్పడుతున్నా కూడా జిల్లా విద్యాశాఖ మరియు రవాణా శాఖ అధికారులు పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్స్ బస్సులను సీజ్ చేసి స్కూల్ యాజమాన్యం,పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర ద్రిగ్బాంతికి గురి చేసింది : మంత్రి పొన్నం ప్రభాకర్

**తొలి అక్షరం/హైదరాబాద్:** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ద్రిగ్బాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకర మని, విమాన ప్రమాద ఘటన యావత్ ప్రపంచాన్ని విషాదంలో ముంచిందని పేర్కొన్నారు. విమాన ప్రమాదంలో మరణించిన మృతులకు సంతాపాన్ని ప్రకటించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఆ కుటుంబాలకు దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు. క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం అందించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

